# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 10-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:90 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## బంగ్లాదేశ్ లో ఇప్పటికే 'స్టార్‌లింక్'...

ప్రముఖ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ, భారతదేశంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ప్రారంభించే దిశగా కీలక అడుగు వేసింది. ఇటీవలే టెలికమ్యూనికేషన్స్ విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్) నుంచి అవసరమైన అనుమతులు పొందింది. దీంతో దేశంలో త్వరలోనే శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## లార్డ్స్ మైదానంలో టీమిండియా ప్రాక్టీస్...

ప్రతిష్ఠాత్మక ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ, ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఊహించని అడ్డంకి ఎదురైంది. ఫైనల్ మ్యాచ్ జరగనున్న ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేయడానికి ఆస్ట్రేలియా జట్టుకు అనుమతి లభించలేదు. అందుకు కారణం, అదే సమయంలో లార్డ్స్ మైదానంలో టీమిండియా ప్రాక్టీస్ చేస్తూ ఉండడమే.

## టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన ఏఐసీసీ

- కమిటీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులు
- ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని, వంశీకృష్ణకు ఉపాధ్యక్ష పదవులు
- ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్య కూడా వైస్ ప్రెసిడెంట్లు
- ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయికి ప్రధాన కార్యదర్శి పోస్టులు



2



2

### కాళేశ్వరంపై కేసీఆర్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే
# కాంగ్రెస్,బీజేపీల అజెండా

**కాళేశ్వరం' మరో దేశంలో నిర్మించి ఉంటే చరిత్రలో నిలిచిపోయేది**

- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని కేటీఆర్ స్పష్టీకరణ
- ప్రాజెక్టులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, దాచాల్సింది ఏమీ లేదని వెల్లడి
- కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదన్న కేటీఆర్
- ప్రధాని మోదీ మెప్పు కోసమే రేవంత్ రెడ్డి మీడియా మేనేజ్‌మెంట్ చేస్తున్నారని విమర్శ

హైదరాబాద్,జూన్9,(నిజం చెపుతాం) కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమైంది. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేవలం కేసీఆర్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే లక్ష్యంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ ప్రభుత్వ వైఖరిని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు.

### తెలంగాణలో భారీగా పెరిగిన
# బస్ పాస్ ధరలు..

- సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థుల బస్ పాస్ ధరలు పెంపు
- ఆర్డినరీ బస్ పాస్ ధర రూ. 1,400కు పెంపు
- మెట్రో బస్సు ధరలు రూ. 300 నుంచి రూ.350 వరకు పెంపు



2

## ఎమ్మెల్యేపాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు



హైదరాబాద్,జూన్8,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. ఆయనపై నమోదైన కేసును కొట్టేసేందుకు తిరస్కరించింది. పోలీసులు నమోదు చేసిన కేసులో 188 సెక్షన్ ను కొట్టేసిన కోర్టు.. మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఎమ్మెల్యేకు తేల్చిచెప్పింది. 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాడి కౌశిక్ రెడ్డి ఓ ర్యాలీలో మాట్లాడుతూ.. తనను గెలిపించకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై నోడల్ అధికారి ఫిర్యాదు చేయగా కమాలపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉంది. అయితే, ఈ కేసును కొట్టివేయాలంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

### సమస్యల సత్వర పరిష్కారానికి
# కృషి చేస్తాం

- పార్వతీపురంలో మంత్రి నారా లోకేశ్ కార్యకర్తలతో సమావేశం
- సుమారు 1100 మందితో వ్యక్తిగతంగా ఫొటోలు దిగిన మంత్రి
- కార్యకర్తల నుంచి సమస్యలపై వినతులు స్వీకరణ
- "కార్యకర్తే అధినేత" అనే నినాదానికి ప్రాధాన్యత



2

### ప్రతి మూడు నెలలకు ఒకసారి పిఠాపురంలో
# ఉద్యోగమేళ

- 325 మంది ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీ కిట్లను అందజేసిన పవన్ కల్యాణ్
- ఎలక్ట్రీషియన్లు కచ్చితంగా రక్షణ పరికరాలు వాడాలని సూచించిన పవన్



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ యువతకు శుభవార్త తెలిపారు. పిఠాపురంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురానికి చెందిన 325 మంది ప్రైవేటు ఎలక్ట్రీషియన్లతో నిన్న ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. విద్యుత్ పనులు చేసే సమయంలో ఎలక్ట్రీషియన్లు తప్పనిసరిగా రక్షణ పరికరాలు వాడాలని సూచించారు.



2

## ముంబై లోకల్ ట్రైన్‌లో ప్రమాదం..

- కిక్కిరిసిన బోగీ నుంచి జారిపడిన 12 మంది ప్రయాణికులు, ఐదుగురు మృతి
- దివా-ముంబ్రా స్టేషన్ల మధ్య ప్రమాదం
- గాయపడిన వారిని సమీప ల ఆసుపత్రికి తరలించి చికిత్స
- ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన రైల్వే అధికారులు


### ఛత్తీస్ గఢ్ లో పోలీసుల వాహనాన్ని పేల్చేసిన
# మావోయిస్టులు

- ఏఎస్పీ ఆకాశ్ రావు దుర్మరణం
- పలువురు పోలీసులకు తీవ్ర గాయాలు
- సుక్మా జిల్లా కొంటాలో ఐఈడీ అమర్చి దాడి చేసిన మావోయిస్టులు



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరోసారి నక్సలైట్లు పంజా విసిరారు. కొంటా-ఎరబోర్ రహదారిపై దొండ్రా సమీపంలో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఐఈడీ పేలిన ఘటనలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఏఎస్పీ) ఆకాశ్ రావు తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మరణించారు.జూన్ 10న మావోయిస్టు సంస్థలు దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏఎస్పీ ఆకాశ్ రావు తన బృందంతో కలిసి కొంటాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. కొంటా ఎస్డీఓపీ, కొంటా పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తోపాటు మరో ఇద్దరు సిబ్బందితో నిఘా విధులు నిర్వర్తిస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. నక్సలైట్లు వ్యూహాత్మకంగా అమర్చిన ప్రెజర్ ఐఈడీ పేలడంతో నలుగురు పోలీసులు గాయపడ్డారు.


### ఉక్రెయిన్‌పై రష్యా
# డ్రోన్ల వర్షం...



2

### ఏసీబీ విచారణకు మనీశ్
# సిసోడియా గైర్హాజరు

- స్కూళ్ల నిర్మాణంలో రూ. 2,000 కోట్ల అవినీతి ఆరోపణలు
- మాజీ మంత్రులు సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసులు
- సోమవారం ఏసీబీ విచారణకు హాజరుకాని మనీశ్ సిసోడియా



2

# సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్చాం

- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలు



2

హైదరాబాద్,జూన్9,(నిజం చెపుతాం) కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు నేడు హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ విచారణలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు దారితీసిన పరిస్థితులు, బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణ వంటి పలు కీలక అంశాలపై హరీశ్ రావు కమిషన్‌కు తన వాదనలు వినిపించారు. ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపిస్తూ ఆయన వివరణ ఇచ్చారు.రీడిజైన్‌కు బలమైన కారణాలుకాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడానికి ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి వచ్చిన అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు.

### ప్రభాకర్‌రావు లొంగుబాటు
# ఒక పథకమే



- అమెరికాలో కేసీఆర్ కుటుంబంతో చర్చల తర్వాతే లొంగిపోయారని ఆరోపణ
- సిట్ విచారణలో ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్
- జడ్జిలతో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శ
- కాంగ్రెస్ పాలనలో అవినీతి కేసుల విచారణ ముందుకు సాగడం లేదని వ్యాఖ్య

2

## ముంబై లోకల్ ట్రైన్‌లో ఘోర ప్రమాదం.. ఐదుగురు మృతి

ముంబైలో ఈరోజు విషాద సంఘటన చోటుచేసుకుంది. రన్నింగ్ ట్రైన్ లో నుంచి పలువురు ప్రయాణికులు కిందపడ్డారు. బోగీ కిక్కిరిసిపోవడంతో ఫుట్ బోర్డ్ పై వేలాడుతూ ప్రయాణించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక సమాచారం. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ నుంచి థానే జిల్లాలోని కసార ప్రాంతానికి వెళ్తున్న లోకల్ ట్రైన్ నుంచి ప్రయాణికులు జారిపడి ఐదుగురు మృతి చెందారు. 12 మంది ప్రయాణికులు రైలు నుంచి కింద పడిపోయినట్లు అధికారులు తెలిపారు. ఐదుగురు స్పాట్ లోనే మరణించగా.. మిగతా వారికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రయాణికుల రద్దీ, రైలు బోగీ కిక్కిరిసిపోయి ఉండటమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. తీవ్రమైన రద్దీ వల్ల కొందరు ప్రయాణికులు డోర్ల వద్ద వేలాడుతూ ప్రయాణించారని, ఈ క్రమంలోనే వారు అదుపుతప్పి కిందపడిపోయారని సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందిస్తున్నారు. ఈ ఘటనపై రైల్వే శాఖ దర్యాప్తు ప్రారంభించింది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు, పరిస్థితులపై అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు. ముంబై లోకల్ ట్రైన్లలో తరచూ కనిపించే రద్దీ సమస్య మరోసారి ఈ ఘటన ద్వారా వెలుగులోకి వచ్చింది.

## తెలంగాణలో భారీగా పెరిగిన బస్ పాస్ ధరలు.. నేటి నుంచి అమల్లోకి!

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) ప్రయాణికులకు షాక్ ఇచ్చింది. వివిధ రకాల బస్‌పాస్‌ల ధరలను గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంచిన ఛార్జీలు సోమవారం (జూన్ 9) నుంచే అమల్లోకి వచ్చాయి. సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులు వినియోగించే పాస్‌ల ధరలు కూడా పెరిగాయి. సగటున 20 శాతానికి పైగా ఈ పెంపుదల ఉంది.వివిధ పాస్‌ల పాత, కొత్త ధరలు ఇలా ఉ న్నాయిసాధారణ ప్రయాణికులు ఎక్కువగా వాడే ఆర్డినరీ బస్‌పాస్ ధర ఇప్పటి వరకు రూ. 1,150 ఉండగా, దీన్ని రూ. 1,400 కు పెంచారుమెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ ధర రూ. 1,300 నుంచి రూ.1,600 కు పెంచారు.మెట్రో డీలక్స్ పాస్ ధర రూ. 1,450 నుంచి రూ. 1,800కు పెరిగింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినియోగించే ఇతర పాస్‌లు, గ్రీన్ మెట్రో ఏసీ బస్‌పాస్ ధరలను కూడా టీజీఆర్టీసీ సవరించింది. ఈ ఆకస్మిక పెంపుదల నెలవారీ పాస్‌లపై ఆధారపడే వేలాది మంది ప్రయాణికులపై అదనపు భారం మోపనుంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులపై ప్రభావం పడనుంది.ఇటీవల హైదరాబాద్ మెట్రో టిక్కెట్ ధరలను కూడా పెంచారు. ఏడేళ్ల తర్వాత తొలిసారి ధరల పెంపును ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ మే 17న అమల్లోకి తెచ్చింది. మొదట 20 శాతం టిక్కెట్ ధరలను పెంచిన ఎల్ అండ్ టీ, ఆ తర్వాత 10 శాతం తగ్గించింది.

## ఏసీబీ విచారణకు మనీశ్ సిసోడియా గైర్హాజరు

దేశ రాజధాని ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలు, తరగతి గదుల నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విచారణకు డుమ్మా కొట్టారు. సుమారు రూ. 2,000 కోట్ల మేర అవినీతి జరిగిందంటూ గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసులు నమోదైన విషయం తెలిసిందే.ఈ కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం ఏసీబీ అధికారులు వారికి సమన్లు జారీ చేశారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం మనీశ్ సిసోడియా ఏసీబీ అధికారుల ఎదుట హాజరు కావాల్సి ఉండగా, ఆయన రాలేదని ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. తనకు కొన్ని ముఖ్యమైన పనులు ఉన్నందున సోమవారం విచారణకు రాలేకపోతున్నానని సిసోడియా తన తరఫు న్యాయవాది ద్వారా ఏసీబీకి సమాచారం అందించినట్లు దర్యాప్తు సంస్థ వర్గాలు తెలిపాయి. దీంతో సిసోడియాకు మరోసారి సమన్లు జారీ చేసేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌ను ఏసీబీ అధికారులు గత శుక్రవారం విచారించారు. అయితే, ఈ ఆరోపణలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, సంబంధిత శాఖల అధికారులే బాధ్యులంటూ జైన్ సమాధానమిచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఆర్కిటెక్ట్‌ల నియామకంలో అక్రమాలు జరిగాయన్న అంశంపై ఆయన సరైన వివరణ ఇవ్వలేదని తెలుస్తోంది.

## భారత్ లోకి ఎంట్రీ ఇస్తున్న వరల్డ్ ఫేమస్ పిజ్జా సంస్థ

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన అమెరికన్ పిజ్జా సంస్థ 'లిటిల్ సీజర్స్' భారత మార్కెట్లోకి ప్రవేశించడానికి సిద్ధమైంది. ఈ ఏడాది జూన్ నెలలో దేశ రాజధాని ప్రాంతం (ఢిల్లీ ఎన్‌సీఆర్)లో తమ మొట్టమొదటి అవుట్‌లెట్‌ను ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ప్రవేశంతో లిటిల్ సీజర్స్ ప్రపంచవ్యాప్తంగా 30 దేశాలలో తమ కార్యకలాపాలను విస్తరించినట్లవుతుంది. 'హాట్-ఎన్-రెడీ' పిజ్జాలకు పేరుగాంచిన ఈ ఫాస్ట్-ఫుడ్ చైన్, రాబోయే నెలల్లో భారతదేశవ్యాప్తంగా మరిన్ని నగరాల్లో తమ శాఖలను విస్తరించాలని యోచిస్తోంది.భారతదేశంలో తమ ప్రస్థానం ప్రారంభించడంపై 'లిటిల్ సీజర్స్' గ్లోబల్ రిటైల్ ప్రెసిడెంట్ పౌలా విస్సింగ్ మాట్లాడుతూ, ఇది తమ సంస్థకు ఒక ముఖ్యమైన మైలురాయి అని అభివర్ణించారు. "భారతీయ వినియోగదారుల మనసు గెలుచుకోగలదని మేం విశ్వసించే ఒక ప్రత్యేకమైన మెనూను పరిచయం చేయడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని ఆమె తెలిపారు. భారతీయ మార్కెట్ కోసం ప్రత్యేకంగా రూపొందించే మెనూలో, సంస్థ ప్రామాణిక పిజ్జాలతో పాటు స్థానిక రుచులకు ప్రాధాన్యతనిచ్చే వంటకాలను కూడా చేర్చనున్నారు.

## పథకం ప్రకారమే ఆయన లొంగిపోయారు: ఫోన్ ట్యాపింగ్ కేసుపై బండి సంజయ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు లొంగిపోవడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రభాకర్‌రావు ఒక పథకం ప్రకారమే లొంగిపోయారని ఆయన సోమవారం వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలాన్ని తక్షణమే ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.మెరికాలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో ప్రభాకర్‌రావుకు కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాతే ఆయన లొంగిపోయారని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. "జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు. ఎవరి ఆదేశాలతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారో ప్రజలకు తెలియాలి" అని బండి సంజయ్ అన్నారు.ఫోన్ ట్యాప్ చేసి సేకరించిన సమాచారంతో ఏం చేశారని, ఆ ఆడియోలను ఎవరికి పంపారని ఆయన ప్రశ్నించారు. ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పాలనపై విశ్వాసం సన్నగిల్లుతోందని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు విచారణ కూడా ముందుకు సాగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుతో పాటు ఈ వ్యవహారంలో సూత్రధారులందరినీ దోషులుగా తేల్చి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ.. సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్చినట్లు వెల్లడి

రీడిజైన్‌కు బలమైన కారణాలుకాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడానికి ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి వచ్చిన అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు."తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, ఏకపక్షంగా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు."ఏడేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు.బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణపై వివరణమేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు.ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు.విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. వాస్తవాలను వివరించాను" అని అన్నారు.

## కాళేశ్వరంపై కేసీఆర్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే కాంగ్రెస్, బీజేపీల ఉమ్మడి అజెండా

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమైంది. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేవలం కేసీఆర్‌ను అప్రతిష్ఠపాలు చేయడమే లక్ష్యంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పనిచేస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ ప్రభుత్వ వైఖరిని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును ఒకవేళ మరో దేశంలో నిర్మించి ఉంటే, అది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కానీ మన దేశంలో కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం దీనిని ఒక పావుగా మార్చుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాజెక్టు నిర్మాణం అనేది ఏ ఒక్క వ్యక్తి తీసుకున్న నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. దీనిని ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై ఉంటుంది" అని కేటీఆర్ వివరించారు.ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో దాచిపెట్టాల్సింది ఏమీ లేదని, అయినప్పటికీ అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కమిషన్ ముందు మాజీ మంత్రి హరీశ్ రావు అన్ని అంశాలను కూలంకషంగా వివరించారని, ఇక కేసీఆర్ కొత్తగా చెప్పడానికి ఏమీ ఉండదని కేటీఆర్ తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నడుస్తోందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే దిశగా అడుగులు వేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్‌లో ఎవరూ భయపడరని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేవలం మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

## టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన ఏఐసీసీ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ సోమవారం ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. నూతన కమిటీలో పలువురు సీనియర్లు, యువ నాయకులతో పాటు ప్రస్తుత ప్రజాప్రతినిధులకు కూడా కీలక బాధ్యతలు అప్పగించారు.కొత్తగా ఏర్పాటు చేసిన ఈ టీపీసీసీ కార్యవర్గంలో మొత్తం 27 మందిని ఉ పాధ్యక్షులుగా నియమించినట్లు ఏఐసీసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. వీరిలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) నాయిని రాజేందర్‌రెడ్డి, వి. వంశీ కృష్ణ ఉన్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) బల్మూరి వెంకట్‌తో పాటు సీనియర్ నేత, మాజీ మంత్రి బసవరాజు సారయ్య కూడా ఉ పాధ్యక్షులుగా నియమితులయ్యారు.టీపీసీసీ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు 69 మందిని ప్రధాన కార్యదర్శులుగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ జాబితాలో కూడా పలువురు శాసనసభ్యులకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వారిలో ఎమ్మెల్యేలు వేద్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయి తదితరులు ఉన్నారు.

## 1100 మంది కార్యకర్తలతో ఫొటోలు దిగిన నారా లోకేశ్

రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, పార్టీ కార్యకర్తలతో తనకున్న అనుబంధాన్ని మరోసారి చాటుకున్నారు. 'కార్యకర్తే అధినేత' అనే పార్టీ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపుతూ, పార్వతీపురం నియోజకవర్గంలోని చినబొండపల్లిలో కార్యకర్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజకవర్గ సమన్వయ సమావేశం ముగిసిన అనంతరం, మంత్రి లోకేశ్ అక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్తను పేరుపేరునా పలకరించి, వారితో కలిసి ఫొటోలు దిగారు.ఈ సందర్భంగా సుమారు 1100 మంది కార్యకర్తలు మంత్రి నారా లోకేశ్ ను కలుసుకునే అవకాశం దక్కింది. ప్రతి ఒక్కరితోనూ మంత్రి ఆప్యాయంగా మాట్లాడుతూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపింది. కేవలం ఫొటోలకే పరిమితం కాకుండా, కార్యకర్తలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వారు అందించిన వినతులను లోకేశ్ ఓపికగా స్వీకరించారు.కార్యకర్తలు లేవనెత్తిన ప్రతి సమస్యను సానుకూలంగా విన్న మంత్రి, వాటి సత్వర పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకమని, వారి సంక్షేమానికి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం..

ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న సంఘర్షణలో రష్యా దాడుల తీవ్రతను పెంచింది. తమ వాయుసేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రతిగా మాస్కో కఠినంగా స్పందిస్తోంది. గత మూడేళ్ల యుద్ధ కాలంలో ఎన్నడూ లేని విధంగా, ఏకంగా 479 డ్రోన్లు, 20 క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడినట్లు కీవ్ వాయుసేన వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడులు ప్రధానంగా మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.కీవ్ ప్రతిఘటన.. అంతర్జాతీయ ఆందోళనరష్యా ప్రయోగించిన ఆయుధాల్లో అత్యధిక భాగం తమ గగనతల రక్షణ వ్యవస్థలు మార్గమధ్యంలోనే కూల్చివేశాయని ఉక్రెయిన్ ప్రకటించింది. మొత్తం 277 డ్రోన్లు, 19 క్షిపణులను నిర్వీర్యం చేసినట్లు పేర్కొంది. కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే నిర్దేశిత లక్ష్యాలను ఛేదించగలిగాయని వెల్లడించింది. సాధారణంగా రష్యా డ్రోన్ దాడులు సాయంత్రం మొదలై తెల్లవారే వరకు కొనసాగుతున్నాయి. ఇటీవల కాలంలో మాస్కో పౌర నివాసాలపై దాడులకు పాల్పడుతోందన్న విమర్శలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. ఈ దాడుల కారణంగా ఇప్పటివరకు సుమారు 12,000 మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.రష్యా నౌకాదళానికి పుతిన్ కొత్త దిశఉ క్రెయిన్‌పై వైమానిక దాడులను తీవ్రతరం చేయడంతో పాటు, రష్యా తన నౌకాదళాన్ని బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించింది.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



యాదగిరిగుట్ట,జూన్9(నిజంచెపుతాం) అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య అన్నారు.సోమవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో యాదగిరిగుట్ట మండలం, పట్టణంలోని 490 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు,179 మంది లబ్ధిదారుల కు కళ్యాణ లక్ష్మీ,షాధి ముబారక్ చెక్కులు



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. మహిళా అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,తహసిల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీవో నవీన్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్,సాదువెల్లి తాజా ఎంపీటీసీ రామ్ రెడ్డి, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతం...

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.**

తుర్కపల్లి, జూన్ 09(నిజం చెపుతాం) :అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తిరుతమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రంగా కన్వెన్షన్ హాల్లో మండలానికి చెందిన 276 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లను ,133 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని అన్నారు. తుర్కపల్లి మండలంలో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్నారని ఇందిరమ్మ ఇండ్లను నాలుగు దఫాలుగా అందజేస్తామని అన్నారు. నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లను మంజూరు చేసిందని అందులో 500 ఇండ్లను తుర్కపల్లి మండలానికి అందజేసినట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళు అధైర పడవద్దని నాలుగు దఫాలుగా అందజేస్తామని అన్నారు. జూన్ 6న తుర్కపల్లి మండలంలో ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసిన నాయకులు, మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సభను విజయవంతం చేసినందుకు అందరికీ రుణపడి ఉంటారని అన్నారు.చిరకాల వాంఛ గంధమల్ల ప్రాజెక్ట్ ,మండలంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రెండు వేల మంది విద్యా పేద విద్యార్థులు చదివే పాఠశాల ఇరవై ఎకరాల్లో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ





ఇండ్ల రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేసుకోవాలని, నాలుగు విడతలుగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పైరవీలకు తావు లేదని ఎవరిని నమ్మి మోసపోవద్దని అన్నారు.వాసాలమరిలో ఇల్లు కోల్పోయిన వారికి ఇండ్లను అందజేస్తామని అన్నారు. మరో మూడు దపాలుగా ప్రభుత్వం అందించే ఇండ్లలో మండలానికి 1500 ఇండ్లను అందజేస్తామని అన్నారు. మండలంలో ఇల్లు లేని వారందరికీ అందజేస్తామని అన్నారు. ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేస్తామని వడ్డీ లేని రుణాలను అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ముందుకు పోతుందని, 8 మండలాల్లో తుర్కపల్లి మండలం క్రమశిక్షణకు పెట్టింది పేరని మిగతా మండలాలు చూసి నేర్చుకోవాలని అన్నారు. ఏ పథకమైన మహిళల పేరు మీద ఇస్తామని ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దుతామని అన్నారు. చివరి లబ్ధిదారుని వరకు లబ్ధి పొందేలా కృషి చేస్తానని అన్నారు. పార్టీలకు అతీతంగా కలిసి అభివృద్ధి పథంలో నడవాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక ఇల్లు, ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. ఇది ప్రజా పాలన....ప్రజల పాలన అందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మోతిలాల్, తహసిల్దార్ దేశనాయక్ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 09(నిజం చెపుతాం) భువనగిరి మండల పరిధిలోని అనంతారం గ్రామానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పక్కీరు కొండల్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఎర్ర కళ్ళమ్మ శ్రీరాములు,మాజీ ఉప సర్పంచ్ విఠల్,వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జహంగీర్,నరసింహ,పద్మ,పాండు,ఎర్ర మహేష్,చిన్న అంజయ్య,ప్రదీప్,పంచాయతీ సెక్రటరీ నర్సింగరావు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సమున్నత వ్యక్తిత్వం, సౌశీల్యమును పెంపొందించాలి







**- చౌటుప్పల్ ఏసిపి పి. మధుసూదన్ రెడ్డి**

చౌటుప్పల్,జూన్9 (నిజం చెపుతాం): చౌటుప్పల పురపాలిక కేంద్రంలో శ్రీ బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ మరియు శ్రీ పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాన దీప్తి పురస్కారములను చౌటుప్పల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాన దీప్తి పురస్కారాలను అందజేశారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు మోడల్ స్కూల్ లలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సౌకర్యాలను తమ అనుకూలంగా మలుసుకొని ప్రతిభను ప్రదర్శించాలన్నారు. చిన్నతనం నుండి చదువులపై ఏకాగ్రత సాధించి ఉన్నత స్థానాలు పొంది పుట్టిన జన్మభూమికి పేరు తేవాలన్నారు.అందుకొరకు సమున్నత వ్యక్తిత్వమును సౌశీల్యమును పెంపొందించుకోవాలన్నారు.ఆకర్షణలకు దూరంగా ఉండి మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలన్నారు.శ్రీ బడుగు రామస్వామి కమలం ఫౌండేషన్ చైర్మన్ బడుగు శ్రీరాములు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు పై శ్రద్ధ తగ్గించి సహజ మేధస్సు పెంపొందించుకోవాలని అన్నారు.శ్రీ పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర మురళి గౌడ్ మాట్లాడుతూపల్లెల నుండి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని,దాని కొరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒకసారి ఉచిత అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్,అక్షయ, పోలోజు రాజు వెంకటాచారి, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సన్మానాన్ని విజయవంతం చేయండి



**- భవానీ చౌదరి వి.హెచ్.పి.ఎస్ జాతీయ మహిళా కన్వీనర్**

**- గడ్డం ఖాసిం వి.హెచ్.పి.ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 09(నిజం చెపుతాం)ఉభయ తెలుగు రాష్ట్రాల వి.హెచ్.పి.ఎస్ అండ్ ఎం.ఆర్.పి.ఎస్ ల ఆధ్వర్యంలో ఈనెల 19న హైదరాబాద్ లో జరిగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సన్మానాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎస్ వి కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మూడు దశాబ్దాల పాటు విరామం లేకుండా ఎస్సీ వర్గీకరణ కోసం,వికలాంగుల హక్కుల కోసం పోరాడుతున్న మంద కృష్ణ మాదిగ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించడం వికలాంగులు చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నామన్నారు. ఒకప్పుడు వికలాంగులు ఇంటికే పరిమితమై, ఎలాంటి ఆధరణ లేకుండా ఉండేవారని, వారిని ఐక్యం చేసి, ఉద్యమాలు చేసేటట్లు చేసిన మంద కృష్ణ మాదిగకే దక్కుతుందని వారన్నారు. వికలాంగుల హక్కులు,ఆత్మగౌరవం, నెలకు నాలుగు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కొరకు కృషి చేసిన మంద కృష్ణ మాదిగకు ఉభయ తెలుగు రాష్ట్రాల వికలాంగులు ఋణపడి ఉంటారని వారన్నారు. భవిష్యత్తులో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు మరిన్ని, గౌరవాలు పదవులు రావాలని ఆకాంక్షించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వి.హెచ్.పి.ఎస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి రజిత,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ,జిల్లా ఇంచార్జీ అధ్యక్షులు బిర్రు మహేందర్,వి.హెచ్.పి.ఎస్ తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుల్లమ్మ, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు జాగిల్లపురం అయిలయ్య,లాలయ్య,అధికార ప్రతినిధి సింగారం రమేష్,బిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు సముచిత స్థానం ఇవ్వని మంత్రి వర్గ విస్తరణ

**- మహమ్మద్ రషీద్ డిండి టౌన్ భారతరాష్టసమితి యూత్ ప్రెసిడెంట్**



డిండి జూన్09, నిజంచెపుతాం :కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన మంత్రి వర్గ విస్తరణలో మైనారిటీలకు సముచిత స్థానం దక్కలేదని డిండి టౌన్ భారతరాష్టసమితి యూత్ అధ్యక్షులు మహమ్మద్ రషీద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల కోసం ఏ ఒక్క పథకం కూడా ప్రవేశ పెట్టలేదన్నారు.మైనారిటీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్లు పొందేందుకు దరఖాస్తు స్వీకరించి 10 నెలలు గడిచినా నేటివరకు లబ్దిదారుల ఎంపిక జరగలేదన్నారు. షాదీ ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు సంవత్సరం దాటిన చెక్కులు అందటం లేదని, సీఎం ఓవర్సీస్ ఉపకార వేతనాలకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్దులకు కోర్సు ముగిసినప్పటికీ ఉపకార వేతనాలు అందక విద్యార్దులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు.అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ విడుదలకు మోక్షం కలగటంలేదని, మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాల, మైనారిటీ స్టడీ సర్కిళ్లు అందని ద్రాక్షగానే మిగిలాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తున్న మైనారిటి శాఖకు మంత్రిని కేటాయించలేదని, తద్వారా మైనారిటీ సమస్యలు ఆలకించే నాథుడే కరువయ్యాడన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖకు నేటివరకు ఐఏఎస్ హోదా కలిగిన అధికారి లేడని, కామారెడ్డి మైనారిటీ డిక్లరేషన్ కలగానే మిగిలిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మైనారిటీ సమస్యల పట్ల దృష్టి సారించి మైనారిటీలకు అండగా నిలువాలని ఆవేదన వ్యక్తం చేశారు

## మహమ్మదాబాద్ గ్రామంలో కన్నుల పండుగగా ఇందిరమ్మ ఇండ్ల పూజా కార్యక్రమం

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్**

సంస్థాన్ నారాయణపురం,మహమ్మదాబాద్,జూన్9,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం.లబ్ధిదారులు దంటిక మంగమ్మ - ముత్యాలు,దంటిక కళమ్మ,లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యా.ఈ నేపథ్యంలో మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్,శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము పేదల ప్రభుత్వము అని,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కచ్చితంగా మంజూరు అవుతాయని అన్నారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలు గడిచిన నియోజవర్గంలో కాదు రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇల్లు ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గూడు లేని ప్రతి పేదవానికి ఇల్లు కట్టిస్తున్నదని అన్నారు.ప్రతిపక్షాలు ఇందిరమ్మ ఇండ్ల పథకంపై చేసే అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మవద్దని,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి,ముత్యాల విజయ్ కుమార్,మునగాల సత్తిరెడ్డి,నల్లబోతు రాజారామ్,సింగిల్విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య,మునగాల గోవర్ధన్ రెడ్డి,నరసింహ యాదవ్,మునగాల చంద్రయ్య,దంటిక శంకర్,జనగాం ఎట్టయ్య,గ్రామ అధికారులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





## మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి వేడుకలు

మునుగోడు జూన్ 09 (నిజం న్యూస్): మాజీ మంత్రి స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మునుగోడు మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మరియు వృద్ధులకు రోగులకు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి వెంకటరెడ్డి, మారగొని అంజయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఈద శరత్ బాబు,యడవల్లి సురేష్ కుమార్,అయితగోని విజయ్,వనం లింగయ్య, దుబ్బ రాజశేఖర్, దోటి కరుణాకర్, సురిగి లింగస్వామి, రవి, జిట్టగోని మల్లేష్, బోయపర్తి సురేష్ పందుల రాజేష్, పందుల సూరన్న, బోయపర్తి సైదులు, ఈదులకంటి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు...



## మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డిని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు : పరమేష్ యాదవ్.



తుర్కపల్లి, జూన్ 09(నిజం చెపుతాం): మండల కేంద్రం లో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డిని అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని టి ఆర్ ఎస్ పార్టీ మండల సెక్రెటరీ ఆఫ్ జనరల్ శాంగార్ల పరమేష్ యాదవ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తన స్థాయిని మరిచి అనుచిత వ్యాఖ్యలను చేస్తూ మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి ని దూషించడం తగదు అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అదుపులో పెట్టుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశలో పనిచేయాలని, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదు అని అన్నారు. గతంలో కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అగ్రస్థానంలో నిలబెట్టితె... ఇవాళ రెండు సంవత్సరాలలో దారుణమైన పరిస్థితికి దిగజ్జార్చారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్,భూక్య రవీందర్,హరి నాయక్, మాజీ ఎంపిటిసి భాస్కర్ నాయక్,రాజేష్ నాయక్,సర్పంచులు సురేష్ నాయక్,ఇమ్మడి మల్లప్ప, భాస్కర్ నాయక్,లచ్చిరామ్ నాయక్,కనకరాజు,వంకరి రమేష్,దాసరి రాజు, తదితరులు పాల్గొన్నారు

## మతిభ్రమించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు నీలం పద్మ

ఆలేరు జూన్ 9 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై మాట్లాడిన తీరును ఖండిస్తూ తమరు ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు ఒక్క రోజైనా ఆలేరు అభివృద్ధిపై మీ ముఖ్యమంత్రితో మీరు మాట్లాడినారా?మా ఎమ్మెల్యే ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని 36 సార్లు కలిసి ఆలేరు అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తుంటే హర్షించేది పోయి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.గత పది ఏళ్ల మీ పరిపాలనలో మీ సొంత ఆస్తులు,వ్యాపారాలు పెంచుకున్నారే తప్ప ఆలేరు అభివృద్ధిపై ఏ రోజు దృష్టి పెట్టలేదు,గంధమల్ల ప్రాజెక్టు మీరు సాంక్షన్ చేస్తే గత పది ఏళ్ల నుండి కట్టకుండా ఏంచేసింద్రు ఆలేరు ప్రజలకు తెలపాలన్నారు.పక్కన ఉన్న భువనగిరి ఎమ్మెల్యే బస్వాపూర్ ప్రాజెక్ట్ తెచ్చుకున్నారు,ఆ సోయి కూడా నీకు లేదనీ,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన ఇలాకాలోని కొండపోచమ్మ,మల్లన్న సాగర్ ఎట్ల పూర్తయినాయి.నీ అసమర్థత చేతగానితనం వల్ల ఆలేరు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.మెడికల్ కాలేజ్ మీ హయాంలో సాంక్షన్ చేసాం అంటున్నారు.మరి ల్యాండ్ కేటాయించినట్లు జీవో చూపిస్తారా..?మా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జూన్ 3వ తారీఖున దాతర పెల్లి సర్వే నెంబర్ 92 లో 20 ఎకరాలు ల్యాండ్ కేటాయించి మెడికల్ కాలేజ్ పనులు ప్రారంభించడానికి జీవో తేప్పించారు.మీ చేతగాని పాలనలో పక్క జిల్లాల్లో జనగామ,సూర్యాపేట,నల్గొండ లలో మెడికల్ కాలేజీలు పూర్తయితే కనీసం మీరు భూమి కేటాయించిన పాపాన పోలేదన్నారు.పదవి అడ్డం పెట్టుకొని ఎంతసేపటికి మీ ఆస్తులు,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెంచుకున్నారే తప్ప ఆలేరు అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు,మా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అహర్నిశలు కృషి చేసి,ముఖ్యమంత్రిని మంత్రులను ఒప్పించి సుమారు 1500 వందల కోట్ల పనులకు జీవోలు ఇప్పించి తన పుట్టినరోజును ఆలేరుకి పండుగ రోజు చేశారు.మీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వాసాలమర్రిని,బంగారు వాసాలమర్రి చేస్తానని చెప్పి ఇండ్లన్నీ కూలగొట్టి విధ్వంసం చేస్తే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నిన్నటి రోజున తాసిల్దార్,ఆర్డీవో గార్లతో సర్వే చేయించి అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిజమైన బంగారు వాసాలమర్రి చేయబోతున్నారన్నారు.గతంలో మీరు కమిషన్లకు కక్కుర్తి పడ్డారు కాబట్టే ఏ కాంట్రాక్టర్ ముందుకు వచ్చి పనులు చేయలేదు.యాదగిరిగుట్ట అభివృద్ధి పైన కూడా మీకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదు,మా ఎమ్మెల్యే వచ్చిన తర్వాత భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు,ఆటో సౌకర్యం,కొబ్బరికాయలు కొట్టుడు,కొండపైన నిద్రించడం కల్పించారు.కనీసం మీ పదేళ్ల అసమర్థత పాలనలో మూటకొండూరు మండలంలో ఎందుకు ప్రభుత్వ భవనాలు కట్టలేదొ చెప్పాలన్నారు.మా ఎమ్మెల్యే వచ్చే పది తరాలకు ఉపయోగపడే విధంగా కొలనుపాక,కాల్వపల్లి గ్రామాల్లో హై లెవెల్ బ్రిడ్జిలు 15 కోట్లతో సాంక్షన్ చేయించారు.మా ఎమ్మెల్యే చేసే మంచి పనులు చూసి ఓర్వలేక అక్కస్ తో మాట్లాడుతున్నారని నీలం పద్మ వెంకటస్వామి హెచ్చరించారు.

## పేదోడి కల నెరవేర్చిన ప్రజా పాలన ప్రభుత్వం : ఎరుకల వెంకటేష్ గౌడ్.



తుర్కపల్లి, జూన్ 09(నిజం చెపుతాం) : ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ, మరియు కళ్యాణ లక్ష్మీ - షాధి ముబారాక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య తో కలిసి లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందించమని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటి అమలుకు శ్రీకారం చుట్టారనీ ఇందిరమ్మ స్ఫూర్తితో సోనియమ్మ ఆశీస్సులతో పేధ వాని సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం, పంచాయితీ కార్యదర్శి అనురాధ,కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, నాయకులు గొప్ప కొండల్ రెడ్డి,గాజే మల్లేశం,ఎర్రోజు కేదారి చారి తదితరులు ఉన్నారు.

## 1987-88 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....

**- విద్య బుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం.**
**- 37 సంవత్సరాల క్రితం స్మృతులను జ్ఞాపకాలను నెమరవేసుకున్న విద్యార్థులు.**




యాదగిరిగుట్ట జూన్ 9 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 పదోవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బోమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో ఇదే బ్యాచ్ కు చెందిన గుండు ముత్తయ్య గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయన అధ్యక్షతన ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమాన్ని మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ చీర శ్రీశైలం నేతృత్వంలో కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 37 సంవత్సరాల తరువాత ఒకచోట చేరి గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులు వారు చదువుకునే రోజుల్లో గడిపిన రోజులను గుర్తు చేసుకుని నెమరు వేసుకోవడంతో పాటు ఒకరినొకరు ఆప్యాయతల మధ్య పరిచయం చేసుకోవడం జరిగింది.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోల్లను అందజేశారు.విద్యార్థినీ విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనాలను యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో ముఖ్యంగా ఆ గ్రామ విద్యార్థినిలు భరతనాట్యం,కూచి పూడి,కథకళి వంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను ఆకర్షించాయన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులందరు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్,యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈవో జీ.రఘు,ఎల్ఐసి ఏజెంట్ ఆర్ వెంకటయ్య,కోట చంద్రమౌళి (సీఎం),సత్తిరెడ్డి,శశినాద్,ఆర్ శ్రీనివాస్,షిక్కా గణేష్,పూర్వ విద్యార్థినిలు నీలిమ (యుఎస్ఐ),ఉమా కాత్యాయని , శ్రీలత,రాధిక,వసుధ,గురువులు విద్యావతి అండాలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవిన్యూ సాధస్సులో పాల్గొన్న ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మన్ చైతన్య.



తుర్కపల్లి, జూన్ 09(నిజం చెపుతాం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రైతు చట్టం రేవన్యూ సదస్సులను ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్నది. అందులో భాగంగా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సాధస్సులో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి పాల్గొని ఆ గ్రామ ప్రజలు తో మాట్లాడి వారి భూ సమస్యలకు సంబందించిన దరఖాస్తులు రెవిన్యూ అధికారులకు ఇస్తున్న తీరును పరిశీలించారు ఈ దరఖాస్తులను వెంటనే విచారించి వారికి తగిన న్యాయం చేయాలనీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ దేశ్య నాయక్,డిప్యూటీ తహసీల్దార్, ఆర్ ఐ లు , రెవెన్యూ సిబ్బంది మరియు మాజీ ప్రజా ప్రతినిధులు , గ్రామ పెద్దలు , రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఆలేరు జూన్ 9 (నిజం చెపుతాం) పేద ప్రజల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఏఎన్ఆర్ గార్డెన్ లో బిజెపి మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 11 ఏళ్ల మోది ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులపై ఏర్పాటుచేసిన కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక భారతదేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.గత ప్రభుత్వం ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని అన్నారు.మోడీ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయాలేదని అన్నారు.దేశ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అంతకు ముందు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్డెమాన్ నరేందర్,ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,బీజేవైఎం రాష్ట్ర నాయకులు చంద్రమౌళి,మహిళా మోర్చా మండల అధ్యక్షులు శేషత్వం అర్చన,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తేరాల శంకర్,జిల్లా నాయకులు సూతగాని రాజు,మండల ఉపాధ్యక్షులు సురేష్,నాయకులు నరసింహారెడ్డి,సుంకరి సృజన్,ఎస్.అమరేందర్,వడ్డేపల్లి కిషన్,గాదే వాసు,గజరాజుల శంకర్,జి.పరశు



రాములు,వెంకటేష్,కాంద్రజు శ్రీను,సారయ్య,కృష్ణమూర్తి,కోల సందీవ్,కిషోర్,శివ,సంతోష్,చింతకింది భాస్కర్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్ పాస్ లపై రేట్లు పెంచిన ప్రభుత్వం



వలిగొండ జూన్ 9 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి స్థానిక మండల పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పేరుతో తెలంగాణ ఆర్టీసీని నష్టాల్లో నెట్టిందని, ఆ నష్టాన్ని పూడ్చడం కోసం చదువుకునే విద్యార్థుల బస్ పాస్ రేట్లు పెంచిందని ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ పాస్ రేట్లు తగ్గించకుంటే రానున్న రోజులలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

## శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ 10వ వార్షికోత్సవం

**- దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల**



చౌటుప్పల్,జూన్9 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోనిశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం 10వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో సోమవారం దేవాలయ కమిటీ సభ్యులు కరపత్రిక విడుదల చేశారు. తేదీ జూన్ 10, 11,మంగళ,బుధవారం రోజులలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి 10వ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాలు 10వ తేదీ ఉదయం సుప్రభాతం,గోపూజ, గణపతి పూజ,స్వస్థ పుణ్యాహవాచనం, ధ్వజారోహణం తదుపరి దేవాలయంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకములు,తీర్థ ప్రసాద వితరణ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ మరియు సాయంత్రం 6:00 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా 11వ తేదీ బుధవారము ఉదయం సుప్రభాత సేవ,7:30 గంటలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు,హోమాలు,11:00 గంటలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6:00 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకములు,మహా పడిపూజ భజన కార్యక్రమం తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈ రెండు రోజుల బ్రహ్మోత్సవాలకు అయ్యప్ప భక్తులు,దాతలు,చౌటుప్పల పట్టణ మరియు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కరపత్రిక విడుదల కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి,అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా, మోగుదాల రమేష్ గౌడ్ సురవి నరసింహా గౌడ్ తిరందాసు జగన్,ఉప్పు ఆంజనేయులు,అంతటి రాము గౌడ్,సుక్క సుదర్శన్, కర్నాటి శ్యాం కుమార్,బొడ్డు రాజేందర్ రెడ్డి ఆలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి, ఆంజనేయ చారి,కాసోజు మధు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సు.



నేరేడుచర్ల జూన్ 9 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండల పరిధిలోని ఫతేపురం గ్రామ లో భూభారతి రెవెన్యూ సదస్సును సోమవారం మండల తాసిల్దార్ సైదులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది భూభారతి రెవెన్యూ సదస్సులో రైతుల భూమిసమస్యలు ఉన్నవారు దరఖాస్తులను తాసిల్దార్ కి ఇవ్వటంజరిగినది వాటిని పరిశీలించి రైతులకు న్యాయం చేస్తానని తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ మౌనిక, భూభారతి కంప్యూటర్ ఉద్యోగి గణేష్, ఆర్ ఐ నరసయ్య, కంప్యూటర్ ఆపరేటర్ రాము, గ్రామ వీఆర్ఏ దేవయ్య వీఆర్ఏలు రాజు రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గడ్డం వివేక్‌కు మంత్రి పదవి ఇవ్వడం పట్ల హర్షం



హుజూర్ నగర్ జూన్ 9 నిజం చెప్పుతాం న్యూస్ మాల సామాజిక వర్గానికి కేబినెట్లో సముచిత స్థానం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రిగా గడ్డం వివేక్ కు క్యాబినెట్లో స్థానం కల్పించడం పట్ల హుజూర్ నగర్ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో మాల మహానాడుఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావులిమాట్లాడుతూ మాల సామాజిక వర్గానికి క్యాబినెట్లో చోటు దక్కడం శుభ పరిణామం అన్నారు. గడ్డం వివేక్ కు మంత్రి పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీకి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మరియు తోటి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గడ్డం వివేక్ రాష్ట్ర మంత్రిగాఆ పదవికే వన్నె తెచ్చేలా సమర్థవంతంగా నిర్వహించి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య, రాష్ట్ర కార్యదర్శిలు ఇట్టి మల్ల బెంజిమెన్,ఇట్టి మల్ల శ్రీనివాస్, జిల్లా కో కన్వీనర్ గొట్టుముక్కల రాములు,రాష్ట్ర మహిళ కార్యదర్శి సప్పిడి సావిత్రి,జిల్లా నాయకులు కో ల్లపూడి దయాకర్, దాసరి పున్నయ్య, మండల అధ్యక్షుడు కమల రాజా,మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య,కోల్లపూడి కళ్యాణ్,పాశం నరసింహారావు, కోల్లపూడి ప్రవీణ్, కోల్లపూడి కమలాకర్,దగ్గుపాటి పెంటయ్య,రంజిత్ దశరథ్ పాల్గొన్నారు

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం 1వవార్డ్ అధ్యక్షుడు నియామకం



హుజూర్ నగర్ జూన్ 9 నిజంచెప్పుతాం న్యూస్ జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని 1వ వార్డు అధ్యక్షుడిగా ఎస్ కె హనీఫ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పట్టణంలోని బీసీ భవన్ లో సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు సామాజికంగా చైతన్యవంతం కావాలని ,కేంద్ర , రాష్ట్ర,ప్రభుత్వాల నుండి బీసీలకు అందవలసిన పథకాలను గ్రామ, వార్డుల వారిగా బీసీలను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా వార్డు కమిటీలు నిర్మాణాలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వాల నుండి జనాభా ప్రాతిపదికన న్యాయమైన బీసీల వాటా సాధించేందుకు బీసీ నాయకత్వం పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, మర్రిగూడెం గ్రామ అధ్యక్షులు కడియాల అశోక్ , వార్డ్ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, కొత్తూరి బ్రహ్మచారి, శెట్టి శ్రీనివాస్, రావినూతల ఇందిరమ్మ, వట్టికూటి శ్రీనివాసగంజి శివ, ఉప్పతల లక్ష్మణకర్నే కృష్ణ, కీతా సుధాకర్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో పరంపరం..



హుజూర్నగర్ మండలం జూన్ 9 నిజం చెప్పుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చట్టంలో భాగంగా ఈరోజు బూరుగడ్డ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ గ్రామములో పట్టా కాని భూములు మరియు గవర్నమెంట్ భూములు కబ్జాల నుండి పట్టా కాకపోతే ఈరోజు మీరు దరఖాస్తులు చేసుకుంటే 45 రోజుల్లో వాటికి సంబంధించిన అంశాలను పరిశీలించి రెవెన్యూ సిబ్బంది మీకు పరిష్కార మార్గం చూపుతుంది అని ఎమ్మార్వో నాగార్జున్ రెడ్డి తెలిపినారు ఎవరెవరికి భూ సమస్య ఉన్నాయో వారు ఈరోజు దరఖాస్తు చేసుకోవాలని కోరినారు గ్రామంలో ప్రజలు 604 సర్వేనెంబర్ లో గల 164 ఎకరాల భూమిని నిరుపేదలైన ప్రజలు సాగు చేసుకుంటే వాటిని వ్యవసాయ యూనివర్సిటీకి ఇవ్వడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నించారు అప్పుడు ఎమ్మార్వో వారికి సమాధానం చెబుతూ గవర్నమెంట్ ఆర్డర్ ప్రకారం మేం చేయాల్సి వస్తుంది అంతేకానీ మీలాంటి నిరుపేదల వద్ద మేము భూమి లాక్కోవాలని ఆలోచన మాకు లేదు అది ఆలోచించుకోవాల్సిందిగా కోరినారు అంతే తప్ప మిగతా విషయాలను ఎటువంటి ఆరోపణ లేకుండా రెవిన్యూ సదస్సు సజావుగా జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్ నాగార్జున రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశము కు రాధిక అరుణ్ కుమార్ మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సలీమా వార్డ్ మెంబర్స్ రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ షరీఫ్ రికార్డ్ అసిస్టెంట్లు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రెవెన్యూ సదస్సును విజయవంతం చేసినారు

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి...





నేరేడు చర్ల జూన్, 9(నిజం చెపుతాం న్యూస్) :పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పాఠశాలలో సాధిస్తున్న ఉత్తమ ఫలితాలు పిల్లలకు అందుతున్న సదుపాయాలు వివరణలతో కూడిన కరపత్రాలు అందిస్తూ పిల్లల నుప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనిపీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడు చర్ల ఉపాధ్యాయులు అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట నాలుగవ రోజు కార్యక్రమానికి నేరేడుచర్ల రాజీవ్ నగర్ లో ఉపాధ్యాయులతో కలిసి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో అన్ని వర్గాలప్రజలనుండి స్పందన బాగుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తురని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయబోధన, ఒత్తిడిలేనివిద్యతోపాటు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనితల్లిదండ్రులనుకోరుతూ విద్యార్థిసర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలని కరపత్రాలు ఇంటింటికివెళ్లి తల్లిదండ్రులకుఅందించి అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు,రషీద్ ఖాన్, ఆర్ శౌరి,ఎన్ నరసింహారావు, వై జానయ్య, ఎం జానకిరాములు, కె వెంకటేశ్వరరావు, ఏ అన్నపూర్ణ, నాగమణి,అఫ్రూన్,బి భానుమతి, కొణతం వెంకటరెడ్డి,టి రామ్మూర్తి, బికోజి,ఎం సైదులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్త ఎరువు తయారీ విధానం పై ర్యాలీ కార్యక్రమం

నేరేడుచర్ల జూన్ 9, ( నిజం చెపుతాం న్యూస్): కమిషనర్ %డ% డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 08వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 09.06.2025 సోమవారం నాడు 06 10వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి వార్డు ప్రజలకు అవగాహన కల్పించి, మురుగు కాల్వలు పూడికలు తీసి 06 10వ వార్డుల పరిధిలో నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు సర్వే నిర్వహించి అట్టి వార్డులకు సంబందించిన వాటర్ ట్యాంకుల ద్వారా సప్లై చేయు వాటర్ ని క్లోరిన్ టెస్టులు చేయటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సంఘ బంధం సభ్యులు, ఆశా వర్కర్లు ప్రజలు హాజరయ్యారు.

# కల్లూరు క్లస్టర్ లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం.

**- భారతీయ వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త పద్మావతి ఆధ్వర్యంలో .**



నేరేడుచర్ల జూన్, 9(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం లోని కల్లూరు క్లస్టర్ రైతు వేదికలో సోమవారం నాడు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమము నిర్వహించారు వానకాలం వారిలో అధిక దిగుబడిల కోసం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను గురించి అవగాహన కల్పించారు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు చీడపీడల సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించి ఖర్చు తగ్గించుకోవాలని భారతీయ వరి పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త సిహెచ్ పద్మావతి తెలిపారు. పచ్చి రొట్ట పంటల ప్రాధాన్యత గురించి కలుపు నివారణ కోసం పాటించవలసిన ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి చౌడు భూముల యాజమాన్యం గురిచి కెవికె సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డి.నరేష్ అవగాహన కల్పించారు. ఇస్కో డిస్టిక్ మేనేజర్ వెంకటేష్ ఎరువుల సమగ్ర యాజమాన్యం గురించి భూసార పరీక్ష ప్రాధాన్యత గురించి నానో యూరియా, నానో డి. ఎ. పి.వాడవలసిన పద్ధతుల గురించి రైతులకు వివరంగా తెలిపారుఎం ఏ ఓ షేక్ జావిద్ మాట్లాడుతూమోదీ పాతకలగురించి రైతుల రిజిస్ట్రేషన్ గురించి,వారి వద్ద లభించి వరి విత్తనాల గురించి తెలిపారు ముఖ్యంగా రైతులను బయట విడిగా దొరికే సీడ్ ను కొనవద్దు అని ప్రభుత్వ మరియు రిజిస్టర్ కంపెనీల సీడ్ ను కనుకోమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వరి పరిశోధన సంస్థ మరియు కె.వికె శాస్త్రవేత్తలు ఏవో జావేద్ ఏఈఓ సంధ్య ఇఫ్కో మార్కెటింగ్ ఆఫీసర్ శరత్ రైతులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల బెడద నుండి ప్రాణాలు కాపాడండి.





**- మున్సిపాలిటీ అధికారులను కోరుతున్న ప్రజలు.**

నేరేడుచర్ల జూన్ 9 నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం చింత బండ వద్దపిచ్చి కుక్కలు వీరంగం చేసి బాలన్ని గాయపరిచాయి బాలుని మోకాలు దగ్గర కండ పీకినది బాధితుని తల్లిదండ్రులు నేరేడుచర్ల ప్రభుత్వ వైద్యశాలకువెళ్తే అక్కడ ఒకరే హాస్పిటల్లో ఉన్నారని సిబ్బంది తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కరువైంది ఎమర్జెన్సీ ఉన్న డాక్టర్లు స్పందించడం లేదు పిచ్చి కుక్కల వీరంగాన్ని నివారించాలని మున్సిపాలిటీ అధికారులను కోరుతున్న చింత బండ గ్రామ ప్రజలు బాలుని కి వైద్య నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు 108 ద్వారా తరలించడం జరిగింది. ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే కుక్కలు నియంత్రించాలని అలాగే ప్రభుత్వ వైద్యశాలలో తగినంత వైద్యం లేక ప్రజల అల్లాడుతున్నారని ఇక్కడ ఒకే డాక్టర్ ఉండటంతో ఆమె మిర్యాలగూడ నుంచి వచ్చేసరికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు ఈ హాస్పిటల్ లో సిబ్బంది కూడా వచ్చిన పేషెంట్లకు సహకరించకపోవడం వర్షాలు వస్తుంటే ఆశా కార్యకర్తలు మున్సిపాలిటీలో వార్డులలో తిరిగి పేషెంట్లను గుర్తించకపోవడం లేకపోవడం ప్రభుత్వ వైద్యశాల అధికారులపై పలుసార్లు పై అధికారులకు తెలిపిన వారు స్పందించకపోవడం. వారు తీరు మార్చుకుపోవటం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు పిచ్చి కుక్కల బెడదల నుంచి ప్రజలను కాపాడండి ని పట్టణంలోని ప్రజలు మున్సిపాలిటీ అధికారులనుకోరుతున్నారు.

# కల్మలచెరువు నుండి గానుగు బండ బిటి రోడ్డు పనులు ప్రారంభం

**- 2.80 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు మంజూరు**

**- పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్**



గరిడేపల్లి జూన్ 9 (నిజం చెపుతాం) రైతుల శ్రేయస్సే లక్ష్యంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి అన్నారు. సోమవారం రోజు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో 2.80 కోట్ల రూపాయలతో మంజూరైన కల్మలచెరువు నుండి గానుగబండ గ్రామం వరకు బిటి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల కల్మలచెరువు గానుబండ, కొండయ్య గూడెం సర్వారం మీదుగా హుజూర్నగర్ వెళ్లేందుకు ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపయోగపరంగా ఉంటుందని, రైతుల విజ్ఞప్తిని గౌరవించి ఈ యొక్క రోడ్డు శాంక్షన్ చేయించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కల్మలచెరువు ప్రజలు ఎల్లకాలం రుణపడి ఉ ంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్మలచెరువు గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల యోహాన్, మాజీ ఎంపీటీసీలు మూలగుండ్ల సైదిరెడ్డి, గుండ్ల సత్యనారాయణ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, మాజీ వార్డు నెంబర్లు అమరవరపు ప్రేమ్ కుమార్, గుండ్ల అనిల్ రెడ్డి, దాసరి లక్షయ్య, అమరవరపు నాగేష్, నరసింహారావు, అమరవరపు రాము, పున్న రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లగాని సైదులు గౌడ్, బొల్లగాని నాగేష్, మతంగి వెంకులు, పున్న నాగయ్య, రైతులు బాబు, దనమూర్తి, దాసరి శ్రీను, వెంకటయ్య, షేక్ జనిమియ, అమరవరపు అశోక్, వెంకటేశ్వర్లు, బాబు,కాటయ్య, ఆకులపుల్లయ్య, బక్కయ్య, రాములు, సైదులు, తిరపయ్య, ఆదిమల్ల సైదులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొని మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 79 వ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవం



చిలుకూరు జూన్ 09:(నిజం చెబుతాం న్యూస్) మండల కేంద్రంలో చిలుకూరు మండల అధ్యక్షుడు నాగిరెడ్డి అంకిరెడ్డి ప్రధాన కార్యదర్శి సురగాని లింగయ్య ఆధ్వర్యంలో. 79 వ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కీర్తిశేషులు ఎస్ టి యు సీనియర్ నాయకులు గండెల అంజయ్య గారి యొక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘటించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు నాగిరెడ్డి అంకిరెడ్డి మాట్లాడుతూ. నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి ఉపాధ్యాయుల హక్కుల కోసం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పోరాడిన తీరు సాధించిన విజయాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. ఎస్ టి యు సీనియర్ నాయకులు కన్నం సాహెబ్ జిల్లా నాయకులు గుండు ఆదినారాయణ కొండ రామాంజనేయులు మంద పుల్లయ్య ఎలగొండ శ్రీనివాస్ పుట్టపాక నరసింహారావు బాలే బోయిన పవన్ నరేష్ గురవారెడ్డి ముదిగొండ సురేష్ కంప సాటి కృష్ణ కొండా వెంకటేశ్వర్లు కస్తూరి విజయ కుమారి మాజీ ఎస్ టి యు నాయకులు కస్తూరి సైదులు ఏఐఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా నాయకులు చేపూరి కొండలు ఒకటో వార్డు నెంబర్ మెహబూబ్బి గ్రామ పెద్దలు గంగిరెడ్డి నాగిరెడ్డి బెల్లంకొండ ఉపేందర్ మాదారపు కొండలు మాదాపూర్ లక్ష్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# భవిత మీది భరోసా మాది ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

**- బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి.**

చిలుకూరు జూన్, 09:( నిజం చెబుతాం న్యూస్ )పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పాఠశాలలో సాధిస్తున్న ఉత్తమ ఫలితాలు పిల్లలకు అందుతున్న సదుపాయాలు వివరణలతో కూడిన కరపత్రాలు అందిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాజారావు. అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట చిలుకూరు మండలంలోని జె జె నగర్ కాలనీ లో ఉపాధ్యాయులతో కలిసి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో అన్ని వర్గాలప్రజలనుండి స్పందన బాగుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తురని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయబోధన, త్రిడిలేనివిద్యతోపాటు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులనుకోరుతూ విద్యార్థిసర్వతోముఖాభివృద్ధికి




దోహదపడాలని కరపత్రాలు ఇంటింటికివెళ్లి తల్లిదండ్రులకుఅందించి అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాదంపల్లిలో బడి బాట కార్యక్రమం

జన్నారం , జూన్ 09 , (నిజం చెపుతాం న్యూస్) విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తు కల్పించాలని జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామ జడ్పి పాఠశాల ప్రాధానోపాధ్యాయులు జాడి ప్రభాకర్ అన్నారు. అధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఆ గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు , గ్రామస్థులు పాల్గొన్నారు.



# నిర్మల్ పోలీస్ మీ పోలీస్ ప్రాణాన్ని కాపాడిన సారంగాపూర్ పోలీస్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 09(నిజం చెపుతాం) ఆదివారం సాయంత్రం సారంగాపూర్ మండలం చించోలి (బి ) గ్రామానికి సంబందించి గట్టు నరేష్ అను వ్యక్తి భార్య తో గొడవపడి ఆత్మహత్య చేసుకోడానికి పురుగుల మందు డబ్బా తీసుకోని ఇంటి నుండి వెళ్ళిపోగా రాత్రి 8:00 గంటల సమయంలో అతని భార్య గట్టు జ్యోతి డైల్ 100 కి కాల్ చేసి ఇట్టి విషయం సమాచారం అందించగా బ్లూ క్లోట్ విదినిర్వహణలో ఉన్న కానిస్టేబుల్స్ పిసి 116 వినిల్ రెడ్డి,పిసి 3900 మాధవ్,లు వెంటనే స్పందించి చించొలి (బి ) గ్రామ శివారులోని గట్టు నరేష్ ని వెతికి పట్టుకొని, వారి కుటుంబ సభ్యులకు అప్పుజెప్పారు గట్టు నరేష్ కుటుంబ సభ్యులు పోలీసులకు అభినందనలు తెలిపారు




# విధుల్లో చేరిన రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ...

జన్నారం, జూన్ 9,(నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ డివిజనల్ పరిధిలోని జన్నారం రేంజ్ ఆఫీసర్ గా లక్ష్మీనారాయణ సోమవారం మధ్యాహ్నం కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ కార్యాలయంలో విధుల్లో చేరారు. లక్ష్మీనారాయణ గతంలో ఇక్కడ ఆరు నెలలు రేంజు ఆఫీసరుగా పనిచేసి సెలవుపై వెళ్లారు.ఆ తర్వాత ఇంచార్జి రేంజు ఆఫీసర్ గా ఇందనపల్లి రేంజ్ ఆఫీసర్ హాఫీజోద్దీన్ వ్యవహరించారు. ఆ తర్వాత లక్ష్మీనారాయణ మళ్లీ విధుల్లో చేరి, ఆ తర్వాత సెలవుపై వెళ్లి గ్రూప్ -1 ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యారు. ఈ తరుణంలో తాళ్లపేట రేంజ్ ఆఫీసర్, జన్నారం ఇన్చార్జి వి.సుష్మారావు ఇంతకాలం జన్నారం ఇన్చార్జి బాధ్యతలను నిర్వర్తించారు. గ్రూప్ -1 లో ఉద్యోగం రాకపోవడంతో మళ్లీ గతంలో ఉన్న జన్నారం రేంజ్ ఆఫీసర్ పోస్టింగ్ లోనే లక్ష్మీనారాయణ చేరాలనుకున్నారు. ఈ మేరకు కాళేశ్వరం జోన్



సీసీఎఫ్ కార్యాలయంలో సీసీఎఫ్ ప్రభాకర్ ను కలిసి మధ్యాహ్నం విధుల్లో చేరారు. రెండు రోజుల్లో జన్నారం రేంజ్ లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# మా భూమిని మాకు ఇవ్వాలి అటవీ సాగు భూములను గుంజుకోవడం ఏంటి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 09 (నిజం చెపుతాం)తర్లపాడు రైతు బోసు భూమన్న ఖానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామంలో బోసు భూమన్న ,బోసు నరసయ్య, బోసు లక్ష్మి అనే ముగ్గురు పోడు భూమిని సాగు చేసుకుని బతుకుతున్నారు. ఇప్పటికీ 40 సంవత్సరాలు గడిచింది 2007లో 2020లో ఈ భూమిని ఫారెస్ట్ అధికారులు ,రెవెన్యూ అధికారులు కలిసి సర్వే చేశారు. చెరువు కింద భూమి వరి పంట పండిస్తున్నారు. పొలము బంటాలు ఉన్నవి గట్ల పైన మామిడి చెట్లు కూడా పెంచుకున్నారు. కానీ ఫారెస్ట్ అధికారులు కక్ష కట్టారు నాలుగు సంవత్సరాల క్రితం బోసు భూమన్న మూడెకరాల భూమిని ఫారెస్ట్ అధికారులు గుంజుకొని హరితహారం మొక్కలు నాటారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంతో పోరాడి ఆ భూమిని తిరిగి ఆ రైతు స్వాధీనం చేసుకొని సాగు చేసుకునే విధంగా పోరాటం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు కూడా సాగులోనే ఉన్నాడు బోసుబోమన్న తమ్ముడు అయినటువంటి నరసయ్య భూమిలో 15 రోజుల క్రితం భూమన్న పొలంలో గుంతలు తవ్వి నరసయ్య పొలంలో గుంతలు దవ్వి ఆ తర్వాత బోసు లక్ష్మి సాగు భూమిలో మంచెను విరగ్గొట్టి ఈ భూముల్ని మీరు సాగు చేయకూడదు. ఎవరు ట్రాక్టర్లు పెట్లకు పెట్టకూడదు. ఎవరు కూలికి వెళ్ళకూడదు దీనిని అధిగమించినట్లయితే కేసులు పెడతామని చెప్పి హెచ్చరించారు ఆ భూములను జెసిబిలు పెట్టి గుంతలు తవ్వారు. చుట్టూ కంచె నాటడం కోసం కొంత దూరం నాటారు. అటవీ శాఖ అధికారుల తీరు వలన ఈ ముగ్గురు రైతులు భూమి కోల్పోయి



రోదిస్తున్నారు. ఈ ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగలి నరసయ్య నాయకత్వం వహించి కలెక్టర్ కి దరఖాస్తు ఇచ్చి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ భూములను తిరిగి ఈ రైతులకు అప్పజెప్పాలని ,అటవీ భూములను గుంజూకోవడం, ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేయడం ఆపాలని కలెక్టర్ కి విన్నవించడం జరిగింది. 40 సంవత్సరాలుగా సాగులో ఉండి రెండు దఫాలుగా సర్వే అయినటువంటి భూమిని గుంజుకోవడం ఏమిటి ఈ దుర్మార్గమని ప్రశ్నించారు .వెంటనే సాగులో ఉన్న గిరిజన ఇతర పేదలందరికీ కూడా పట్టాలివ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ దుర్గం పోషలింగం ,నాయకులు చింతకుంట శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది అభినందనలతో.. డాకూర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం తదితరులు పాల్గొన్నారు

# రామాలయం టెండర్ ప్రపోజల్ ను అందించిన విట్టల్ రెడ్డి

లోకేశ్వరం, జూన్ 9 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో శ్రీ రామాలయం యొక్క టెండర్ ప్రపోజల్ కు పంపమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేషానుసరం రాష్ట్ర, దేవాదయ కమిషనర్ ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయటం జరిగింది. అ కాపీ ని సోమవారం ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి గ్రామస్తులకు అందజేయడం జరిగింది.రాజురా గ్రామస్తులు మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మరియు ముధోల్ మాజీ శాసనసభ్యులు జీ విఠల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లలిత భోజన్న,మాజీ సర్పంచ్ ముత్తాగౌడ్, మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి, ఆలయ కమిటీ




అధ్యక్షులు పతని భూమన్న, లోలం చిన్నయ్య, దేవరెడ్డి, దేవన్న వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

**- ఝరి గ్రామము లో భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమర్వో రాజ్ మోహన్**

తలమడుగు జూన్ 09( నిజం చెపుతాం ప్రతినిధి ): భూ భారతి రెవెన్యూ సదస్సులు మండలం లో నీ పలు గ్రామాల్లో కొనసాగుతున్నాయి సోమవారం ఝరి గ్రామం లో రెవెన్యూ సదస్సు లో మండల ఎమర్వో రాజ్ మోహన్ పాల్గొని రైతుల నుండి అర్జీలు స్వీకరించారు ఎమర్వో రాజ్ మోహన్ మాట్లాడుతూ భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు పరచడం జరుగుతుంది అని అందులో భాగంగా నే ఝరి గ్రామం లో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు భూ యజమానులు రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు సాదాబైనామాలు పెండింగ్ మ్యుటేషన్లు సక్సేషన్స్ విస్తీర్ణంలో తప్పుల సవరణ భాగ పంపిణి తదితర అన్ని



రకాల సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు.భూరికార్డులను పరిగణలోకి తీసుకొని ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సమస్యలు వీలైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ పొందిన కమలాకర్ ను సన్మానించిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కమిటీ





తలమడుగు జూన్ 09( నిజం చెపుతాం ప్రతినిధి ): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కార్యాలయంలో ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్ తో రావడం జిల్లా కమిటీ సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ఆర్గనైజర్ రాజన్న, జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, అబ్రద్, ఆదిలాబాద్ రూరల్ మండలం అధ్యక్షులు భూమన్న, ధీరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

తలమడుగు జూన్ 09( నిజం చెపుతాం ప్రతినిధి ): నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ శ్రీనివాసరావు ఆదేశానుసారంగా అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కు జిల్లా లో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రవేట్ పాఠశాలలలో కనీస వసతులు కల్పించాలని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవికి వినతి పత్రం అందించారు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లూరి స్వామి వసతులు లేని కారణంగా సరైన విద్యా బోధన లేక విద్య వ్యవస్థ కుంటూ పడుతుందని మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలనివారు కోరారు సానుకూలంగా స్పందించన అదనపు కలెక్టర్ మౌలిక వసతుల కోసం కృషి చేస్తానని తెలిపినట్లు తెలిపారు వీరి వెంట అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎడుమెకలు



చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్ రాజ్ పాల్గొన్నారు

# వర్ష కాలం నేపథ్యం లో రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టండి...

**- అధికారులను అదేశించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 09 (నిజం చెపుతాం) వర్షకాలం నేపథ్యంలో గుంతల మయమైన రోడ్ల వల్ల ప్రజానికానికి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అదేశించారు..తక్షణమే నివేదిక లు ఇవ్వాలని ఎక్కడైతే వంతెన లు, అవసరమో గుర్తించాలని సూచించారు.. ప్రజలకు రాక పోకలకు ఇబ్బందులు కలగకుండా, ఆర్టీసీ బస్సులు, ఆటో లు నడిచేలా గుంతలు పూడ్చలన్నారు.మండలాల వారిగా పంచాయతీ రాజ్ ఇంజనీర్ ల తో సమస్య విషయమై చర్చించారు.మరమ్మత్తులకు ఎంత అవసరమో తక్షణమే



ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు..సమావేశం లో పంచాయత్ రాజ్ ఇ ఇ.చందుజాదవ్ తో పాటు అన్ని మండలాల ఎ ఇ లు పాల్గొన్నారు.

# భూ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న నాయబ్ తహసీల్దార్



లోకేశ్వరం, జూన్ 09( నిజం చెపుతాం ) భూ భారతి రెవెన్యూ సదస్సులు మండలం లో నీ పలు గ్రామాల్లో కొనసాగుతున్నాయి సోమవారం బామ్ని కె గ్రామం లో రెవెన్యూ సదస్సు లో మండల నాయబ్ తహసీల్దార్ రవీందర్ పాల్గొని రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. రవీందర్ మాట్లాడుతూ భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు పరచడం జరుగుతుంది అని అందులో భాగంగా ఈరోజు బామ్ని కె గ్రామం లో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. భూ యజమానులు రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు సాదాబైనామాలు పెండింగ్ మ్యుటేషన్లు, సక్సేషన్స్, విస్తీర్ణంలో తప్పుల సవరణ తదితర అన్ని రకాల సమస్యలు ఈ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. భూరికార్డులను పరిగణలోకి తీసుకొని ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సమస్యలు వీలైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు మైలారపు ఆడేళ్లు అంతఃక్రియల్లో పాల్గొన్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**- ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయకులను పొట్టనపెట్టుకోవడం సరికాదు**
**- కామ్రేడ్ ఆడేళ్లు గారి కుటుంబానికి ప్రభుత్వం అదుకునేలా ఒత్తిడి తీసుకొస్తా**



బోథ్(నిజం చెపుతాం న్యూస్ ) బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన మావోయిస్టు మైలారపు ఆడేళ్లు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. వారి అంతఃక్రియలు సోమవారం రోజున వారి స్వగ్రామం పొచ్చరలో నిర్వహించగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు అంతఃక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతఃక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆడేళు గారి కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యే గా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి గార్లతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 09(నిజం చెపుతాం)ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తులో పేర్కొన్న అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు నిర్లక్ష్యం కాకుండా నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, హాస్టళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేసి, పనుల్లో వేగం తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ తొలి మహిళ అధ్యక్షురాలుగా కమల రాజశేఖర్

**- ఆధ్యాత్మిక, సేవ రంగంలో విశిష్ట సేవలు అందించిన కమలా రాజశేఖర్**
**- ఆదివారం రాత్రి ప్రమాణస్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు**




భద్రాచలం, జూన్ 9( నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కమ్మ సత్రం నందు లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ నూతన కమిటీ 25-26 సంవత్సరానికి గాను 32వ అధ్యక్ష,కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ తొలి అధ్యక్షులుగా కమల రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. కమల రాజశేఖర్ చదువుకునే రోజుల్లోనే పలు సేవా కార్యక్రమాలు చేపట్టే వారిని తన సన్నితులు పేర్కొన్నారు. బి ఏ చదివిన కమలా రాజశేఖర్ తన తండ్రి వైద్యులు కావడంతో పేదవారి కష్టాలు ఎలా ఉంటాయో కల్లారా చూసిన వ్యక్తి. చదువు అయిపోయిన తర్వాత భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు పిన్నింటి రాజశేఖర్ తో వివాహం జరిగింది. భద్రాచలం ఏజెన్సీ అంటేనే గిరిజను ఎక్కువగా ఉండే ప్రాంతం, మొదట్నుంచి కమల రాజశేఖర్ కి సేవ చేయటం అంటే చాలా ఇష్టం, వివాహం అయిన తర్వాత డాక్టర్ రాజశేఖర్ కూడా ప్రోత్సహించడంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయటం అదృష్టంగా భావించిన కమల రాజశేఖర్, 2011లో వికాస తరంగణి సంస్థ ద్వారా ఆధ్యాత్మిక సేవా రంగంలో తొలి అడుగులు వేస్తూ, సోమవారంన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సేవలో ప్రతిరోజు సేవ చేస్తూ భక్తులకు తన ఒత్తుగా సాహసకాలలో అందిస్తూ వస్తున్నారు. లైన్స్ క్లబ్ మెంబెర్గా 32 సంవత్సరాలుగా కొనసాగుతూ 2025,26 సంవత్సరానికి గాను లైన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలు కావడం విశేషం. దుమ్ముగూడెం మండలంలోని సొంత గ్రామం లక్ష్మీనరం, ఉన్నంబట్టి గ్రామాల్లో ఆలయాలను నిర్మించి భక్తులకు స్వామివారి సేవలను అందేందుకు దోహదపడ్డారు. భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ వెనక శివానంద ఆశ్రమం అధ్యక్షురాలుగా కొనసాగుతూ ఎంతోమంది అనాధలకు చేయూతని ఇస్తున్నారు. కమల రాజశేఖర్ గోదారి వరదల సమయంలోనూ కరోనా సమయంలోను ప్రజలకు పలు రకాలుగా సేవలందించారు. ఆమె లైన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలు కావడం పట్ల రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు ,వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పేదలు సాగు చేసుకుంటున్న భూముల్లో కందుకాలు తవ్వడం ఆపాలి..

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె రాజన్న.**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 09 (నిజం చెపుతాం)జిల్లాలో పోడు భూములు, సాగు చేసుకుంటున్న గిరిజనులు గిరిజనేతరులు అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ పేదలు జీవనంగడుపుతున్నారు. ఇటీవల వర్షాలు కురవడంతో భూములు సాగు చేసుకుంటున్న పేద ప్రజలను ఫారెస్ట్ అధికారులు వారి భూముల్లో కందుకాలు తవ్వుతూ ట్రించీలు కొడుతూ రైతులను బలవంతంగా దౌర్జన్యం చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలని పేదల సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తూ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా కే రాజన్న మాట్లాడుతూ సారంగాపూర్ మండల్ జౌలిగ్రామంలో గత 50 సంవత్సరాల నుండి పేదలు సాగు చేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకొనుటకు ఫారెస్ట్ అధికారులు కందుకాలుతవ్వి భూముల నుండి తరిమివేయడానికి కుట్రలు పన్నుతున్నారు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారు పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని అలాగే ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యాలు ఆపి పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్ రామ లక్ష్మణ్ సాయినాథ్, సుదర్శన్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి..

**- టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 09 (నిజం చెపుతాం) నిర్మల్ కలెక్టరేట్ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి పరిసరాల గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేయగ ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎటువంటి సంబంధం లేని జనంసాక్షి ఎడిటర్ రహిమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు టియుడబ్ల్యాయు (ఐజేయు )ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కొందూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య లు మాట్లాడుతూ పర్యావరణనికి, జలకాలుష్యనికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలను ప్రచురిస్తే జీర్ణించుకోలేని ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు పిర్యాదు తో స్థానిక పోలీసులు కక్ష పూరీతంగా హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న సమయంలో జనంసాక్షి ఎడిటర్ రహిమాన్ పై అక్రమంగా కేసులు బనాయించడం సరైంది కాదని, అది ముమ్మాటికి ప్రశ్నించే వారి గొంతు నొక్కడిమేనని మండిపడ్డారు. ఎడిటర్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చెపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పూసల పోశెట్టి, గుమ్ముల అశోక్, యోగేష్ శర్మ, కూన రాజు, కైలాష్,రామొల్ల రాజేశ్వర్, జల్ల మనోజ్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపేట..

**- మేడిపల్లి రైతు పొదుపు సహకార సంఘం రజతోత్సవ సభకి ముఖ్య అతిధులుగా రాష్ట్ర - గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**




పాలేరు జూన్ 9 ( నిజం చెపుతాం న్యూస్)ది. 08-06-2025 న మేడేపల్లి రైతు పొదుపు సహకార సంఘం రజతోత్సవ సభకి ముఖ్య అతిధులుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారుగతంలో సహకార బ్యాంకులు చాలా నష్టాల్లో ఉండేవని,ఇప్పుడు పరిస్థితి చాలా వరకు మెరుగు పడిందన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు ఇచ్చామా, తీసుకున్నామని కాకుండా సంఘాలు ఆయా ప్రాంతాలకు ఉన్నటువంటి రైతాంగానికి అనుగుణంగా ఉపాధి మార్గాలను తీసుకువచ్చి రైతుల ద్వారా అభివృద్ధి పదాన్ని తీసుకుపోయేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, మేడేపల్లి సోసైటీ చైర్మన్ సామినేని వెంకటయ్య, పసుపులేటి దేవేందర్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం



పాలేరు జూన్ 9 ( నిజం చెపుతాం న్యూస్ ) ది.09-06-2025 ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం 261 బూతు లోని జంగిలి ప్రసాద్-చైతన్య ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, దోసపాటి శేఖర్, చెరువు స్వర్ణ, మాజీ ఎంపీటీసీ చిలకల సీతారామమ్మ, సుభాన్, ముక్కంటి, రాయపూడి శీను, భాస్కర్ రావు,కొమ్మనబోయిన సీతారాములు, కాశ బోయిన మల్లయ్య, మరి శివ, చిట్టి చిట్టి వెంకటేష్, మామిడి లక్ష్మణ్,పొన్నగాని రాంభాస్కర్, దిద్ది వినయ్, పెద్దలు హరి వెంకటేశ్వర్లు, ఇతరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ...




పాలేరు, జూన్ 09 ( నిజం చెపుతాం న్యూస్ )ది.09-06-2025 పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోరాట్లగూడెం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమములో తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సుబ్బయ్య, మార్తి వెంకటరామయ్య, మార్తి సావిత్రి ,మాజి సర్పంచ్ జ్యోతి-మైసయ్య, మార్తి కోటి, బాజా శ్రీనివాస్, కణతాల లీలావతి, షేక్ సమీనా, షేక్ సైదా, మహబూబ్ పాషా, లాల్ పాషా, షేక్ భాషా, దామోదర్, రవితేజ, షాజాహాన్, జూలూరి రాము, మార్తి శ్రీకాంత్, అభిమానులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ల తో సమీక్ష సమావేశం

పాలేరు, జూన్ 09 ( నిజం చెపుతాం న్యూస్ )
ది. 09-06-2025న ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం పట్టణ కేంద్రంలో గల వ్యవసాయం మార్కెట్ కార్యాలయంలో, మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు అధ్యక్షతన మార్కెట్ డైరెక్టర్లతో మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు మాట్లాడుతూ, ఒక రోజు క్రితమే మృగశిర కార్తె, చిరుజల్లులతో ఆహ్వానాన్ని పలుకుతూ చక్కటి చల్లని వాతావరణాన్ని మన రైతులకు అందించిన విషయం తెలిసినదే, ఇందుకుగాను మన వ్యవసాయ రైతులకు, మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన ఎరువులు, విత్తనాలు, నీటి సదుపాయం, అన్నింటినీ రైతులకు సకాలంలో అందుటకు మనము ఎంతో కృషి చేయాల్సిన పని ఉన్నదని, మన తెలంగాణ రాష్ట్రంలో మన వ్యవసాయ రైతులు బాగుంటేనే మన రాష్ట్రం, మన రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని వారికి వ్యవసాయపరంగా ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా మన వ్యవసాయం మార్కెట్ నుండి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని, అందుకుగాను ప్రతి ఒక్క మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తూ, పలు అంశాలపై వారితో చర్చించినారు.

# కృష్ణా జలాలను మింగేసారు, బనకచర్ల సాకుతో గోదావరిని మింగబోతున్నరు...

సోమాజిగూడ, జూన్ 9,(నిజం చెప్తాం), సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన "కృష్ణను మింగిర్రు- గోదావరి మీద పడ్డరు" అంశం పై ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న తెలంగాణ బి.సి పోలిటికల్ జె.ఏ.సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ . మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా ఆంధ్ర ప్రభుత్వం గోదావరి నది జలాలను అక్రమంగా బానకచర్ల ప్రాజెక్టు పేరుతో కృష్ణా కావేరి బేసిన్ కు తరలించుకొని పోతున్నారని ఆయన దుయ్యబట్టారు.. ఈ జలదోపిడి ని ఆపకపోతే తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ఆయన **ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపలేక** పోతున్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పూర్తి బాధ్యత వహించి ,తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ




వి.హనుమంతు రావు , తెలంగాణ జలవనురుల నిపుణులు శ్రీ వి ప్రకాశ్ , బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ రావుల శ్రీధర్ రెడ్డి ,బిసి సంక్షేమ సంఘం జాతీయ నాయకులు శ్రీ గుజ్జ క్రిష్ణ , హైకోర్టు అడ్వకేట్ శ్రీ నాగుల శ్రీనివాస్ యాదవ్ , బిసి జెఏసి నాయకులు శ్రీ బందారపు నర్సయ్య గౌడ్ , శ్రీ దేశగాని సాంబశివ , లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు శ్రీ భూక్యా సంతోష్ నాయక్ గారు తదితరులు పాల్గొన్నారు

# మావోల ఘాతుకానికి.. ఏఎస్పి ఆకాష్ గిర్పుంజే బలి- పలువురికి గాయాలు...

చర్ల జూన్ 9 (నిజం చెపుతాం).చతీష్ గడ్ లో కొంటా ఎర్రబోరా రోడ్డులోని డోంద్రా సమీపంలో ఏఎస్పి మృతి చెందగా మరికొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి మావోయిస్టు అమర్చిన ఐ ఈ డి పేలి సుక్మా జిల్లా కొంటా డివిజన్ అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆకాష్ రావు గిర్పుంజే అమరులయ్యారుఅదనపు ఎస్పీ శ్రీ ఆకాష్ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కొంటా శ్రీ భాను ప్రతాప్ చంద్రకర్, ఇన్స్పెక్టర్ శ్రీ సోనాల్ గవ్లా జవాన్లుకు గాయాలయ్యాయి ప్రాంతంలో నక్సలైట్లు వాహనాన్ని తగలబెట్టిన



సంఘటనను దర్యాప్తు చేయడానికి వెళ్లారుసెర్చ్ ఆపరేషన్ సమయంలో, ఒక ఐఇడి పేలి, శ్రీ ఆకాష్ రావు గిర్పుంజే (అదనపు ఎస్పీ కొంటా), శ్రీ భానుప్రతాప్ చంద్రకర్ (సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కొంటా) మరియు ఇన్స్పెక్టర్ శ్రీ సోనాల్ గవ్లా (స్టేషన్ ఇన్ఛార్జ్, కొంటా) గాయపడ్డారు.గాయపడిన వారందరినీ ప్రాథమిక చికిత్స కోసం కొంటా ఆసుపత్రికి తరలించారు. శ్రీ ఆకాష్ రావు గిర్పుంజే తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిర్వహిస్తుండగా శ్రీ ఆకాష్ రావు అమరవీరులయ్యారుశ్రీ ఆకాష్ రావు గిర్పుంజే, 42, రాయ్‌పూర్ జిల్లా నివాసి మరియు 2013 బ్యాచ్‌కు చెందిన డైరెక్ట్ రిక్రూట్ డీఎస్పీ ఆయన 2024 సంవత్సరం నుండి కొంటాలో అదనపు పోలీసు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. మన్పూర్-మోహ్లా మరియు సుక్మా వంటి ఎల్డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాలలో పనిచేసిన ఛత్తీస్‌గఢ్ పోలీసులలో ఆయన అత్యంత ధైర్యశాలి గాయపడిన ఇతర అధికారులు – శ్రీ భానుప్రతాప్ చంద్రకర్ (సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కొంటా) మరియు ఇన్స్పెక్టర్ శ్రీ సోనాల్ గవ్లా (స్టేషన్ ఇన్ఛార్జ్, కొంటా) ప్రస్తుతం ప్రమాదం నుండి బయటపడ్డారు మరియు మెరుగైన చికిత్స కోసం వారిని విమానంలో ఉన్నత వైద్య కేంద్రానికి తరలించారు శ్రీ ఆకాశ్ రావు గిర్పుంజే భౌతికకాయాన్ని అంత్యక్రియలు మరియు గౌరవ వందన కోసం రాయ్‌పూర్‌కు తరలించారుఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, పోలీసు ప్రధాన కార్యాలయం, అన్ని పౌరులు మరియు పోలీసు కుటుంబం అమరవీరుడు ఆకాశ్ రావు గిర్పుంజే కుటుంబానికి అండగా నిలుస్తున్నాయి. ఆయన త్యాగం సిపిఐ(మావోయిస్ట్) వంటి క్రూరమైన కుట్రపూరిత సంస్థను పూర్తిగా నాశనం చేయాలనే మన నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది.

# 12 కోట్ల 10 లక్షల రూపాయలతో రహదారి పనులకు శంకుస్థాపన

గుమ్మడిదల జూన్ 9(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపల్ పరిధి, గుమ్మడిదల మండల పరిధిలో 12 కోట్ల 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అనంతరం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారి నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు 42 లక్షల 50 వేల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,



కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి ఉచిత శిక్షణ శిబిరం ముగింపు

జనగాం జిల్లా జూన్ 9( నిజాం చెపుతా%శీ%):వేసవి కాలంలో జనగామ మండలం చౌడారం గ్రామం లో అథ్లెటిక్స్ విభాగంలో నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేసిన సలేంద్రి శ్రీనివాస్ , ఈ కార్యక్రమంలో పిఈటి గంగశెట్టి మనోజ్ కుమార్, కోచ్ మునిగె సురేష్, యాసారపు కరుణాకర్, కర్ల శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు



# 11 ఏండ్ల నరేంద్ర మోడీ పాలనలో వేగవంతంగా భారత దేశం అభివృద్ధి...





గండిపేట్, జూన్ 9 (నిజం చెపుతాం): దేశ ప్రజలందరూ ప్రధాని నరేంద్ర మోడీ వైపు ఉన్నారని, భారత దేశం వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం అని హైదరాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏండ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ గోల్కొండ బిజెపి డివిజన్ అధ్యక్షుడు గంపాల సతీష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. 11 ఏండ్ల ఎన్డీఏ పాలనలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశం స్వచ్ఛభారత్ నుంచి మొదలుకొని జన్ ధన్ ఖాతాల వరకు మహిళల ఆర్థిక సాధికారత కు అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు గోల్కొండ బిజెపి డివిజన్ అధ్యక్షుడు గంపల సతీష్ పేర్కొన్నారు. ఉజ్వల్ యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించి దేశంలోనే పేద మహిళలకు పొగలేని వంటగదిని అందుబాటులోకి తెచ్చిన ఘనత నరేంద్ర మోడీ దేనని చెప్పారు. బిజెపి ప్రభుత్వంలోనే భేటీ బచావో, భేటీ పడావో అమలు చేసిన ఘనత కూడా మోడీ దేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల గోవర్ధన్, పూర్ణచంద్రరావు, శ్రీకాంత్, ప్రదీప్ గౌడ్, రఘు, మంజు, అర్బన్ జస్వాల్, గడ్డి సాయికుమార్, బలవంత్ కుమార్, స్రవంత్, గీత, బాల మల్లేష్, రజినేష్, అశోక్ గౌడ్, పవన్ కుమార్, శివ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పెట్ డివిజన్ వాటర్ వర్క్ సమస్యలపై అంబర్పేట్ కార్పొరేటర్

అంబర్పేట్: జూన్09( నిజం చెబుతాం) ఈ సందర్భంగా నారాయణగూడ కార్యాలయంలో జిఎం రామకృష్ణ ని కలిసి వినతి పత్రం సమర్పించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడకార్పొరేటర్ మాట్లాడుతూ లిఅంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్న కృషితో అంబర్ పెట్ డివిజన్ కి 80 లక్షల రూపాయల వాటర్ వర్క్స్ కి సంబంధించినటువంటి పనులు మంజూరు అయినప్పటికీ, పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం వలన ఈరోజు జిఎం ని కలిసి త్వరితగతిన మంచినీటి మరియు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, అలాగే డివిజన్ లో అనేక చోట్ల మ్యాన్ హోల్స్ కుంగిపోవడం జరిగిందని, వీలైనంత త్వరగా నూతన మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయవలసిందిగా జిఎం రామకృష్ణ కి తెలియజేయడం జరిగింది ఇందుకు సానుకూలంగా స్పందించిన జిఎం వీలైనంత త్వరగా అవసరమైన చోట నూతన మంచినీటి మరియు డ్రైనేజ్ పైప్ లైన్లు, రెండు రోజుల్లో నూతన మ్యాన్ హోల్స్ పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో




వాటర్ వర్క్స్ డిజిఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఏఈ ప్రదీప్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబర్ పెట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,సోషల్ మీడియా అధ్యక్షుడు రంగు ఉదయ్ కిరణ్ గౌడ్,సంతోష్ చారి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు..

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, జూన్ 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): - ఆదర్శ్ నగర్ స్థానిక ప్రజలు ఎదోర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ తో కలిసి పర్యటించి పరిశీలించిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని, అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలినీ కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి,



నిర్ణయాలతో డివిజన్ లో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సత్యనారాయణ, రమేష్, నరసింహారెడ్డి, కృష్ణ గౌడ్, సత్యం, నరసింహ, పవన్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేసిన పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు**

షాద్ నగర్ జూన్ 9 (నిజం చెపుతాం) ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో షాద్ నగర్ చౌరస్తాలో తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే శంకర్ కు ముదిరాజుల తరఫున



ధన్యవాదాలు, మరియు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజు కు ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు షాద్ నగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు అందెపైలయ్య, అంచె రాములు, సంఘం గౌరవ సలహాదారులు కొంకల చెన్నయ్య, చెట్ల జంగయ్య మరియు సంఘం కోశాధికారి కొండే యాదయ్య, ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ, యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్, జాయింట్ సెక్రటరీ గడ్డమీద రమేష్, ఫరూఖ్ నగర్ మండల్ అధ్యక్షులు కుడుముల బాలరాజ్, కేశంపేట మండల్ ఇన్చార్జ్ తీగల గోపాల్, షాద్ నగర్ మహిళా అధ్యక్షురాలు అనసూయ గారు పరూక్ నగర్ మండల్ యువత అధ్యక్షులు బుడ్డా నర్సింలు, నాయకులు తంగడపల్లి శంకర్ మేకల వెంకటేష్ మరియు కార్యవర్గము పిట్టల అంజయ్య, మన్నే రవి, గుగ్గిల రవి, చల్ల భరత్, మంగ మధు, గుడాల గిరిబాబు, మంకాల శ్రీశైలం, మొగిలిగిద్ద భరత్, నీరటి వాసు, రాజ మౌని రాజు ఎలికట్ల రాము రాయికల్ సంద నర్సింహులు, జగదీశ్వర్ మంగ కిరణ్ తేజ్ కార్తీక్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగి ఉన్నారు కాబట్టి స్థానిక సంస్థ ఎలక్షన్లలో వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు నగదు పుష్కరాల పంపిణీ

పటాన్ చెరు జూన్ 9(నిజం చెపుతాం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లతో సమావేశం

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..

### - డి.గోపాల్ నారాయణ కన్స్యూమర్ కమిషన్ మీడియా

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 09 (నిజం చెపుతాం)మహబూబ్‌నగర్ జిల్లా కన్స్యూమర్ కమిషన్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన పెంచే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ కమిషన్ జడ్జి అనురాధ, సూపరింటెండెంట్ అశోక్ కుమార్, కన్స్యూమర్ ఆక్టివిస్ట్ ప్రవీణ్, కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ శ్రీ డి. గోపాల్ నారాయణ మరియు ఆఫీస్ స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు ఈ అవగాహన కార్యక్రమంలో, సైబర్ నేరాల నుండి రక్షణ కోసం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా, ఓటీపీ వచ్చినప్పుడు దాన్ని ఇతరులకు చెప్పరాదని, ఆన్లైన్ బిజినెస్ మోసాలను గుర్తించి, నష్టం జరిగితే 24 గంటల్లో 1930 నెంబర్‌కు ఫోన్ చేసి అప్రమత్తం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం



ప్రజలలో సైబర్ భద్రతపై అవగాహన పెంచడానికి, మరియు సైబర్ నేరాల నుండి రక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలను అవగాహన చేయడానికి ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# వార్డుల విభజనలో లోపించిన పారదర్శకత...

### - వెంటనే సవరించాలని డిమాండ్ ...
### - నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన ఎం సిపిఐ (యు) నాయకులు ...




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 9(నిజం న్యూస్)నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల విభజన లో పారదర్శకత పూర్తిగా లోపించిందనిఎం సిపిఐ( యు) నాయకులు కన్నం వెంకన్న , వంగల రాగ సుధా , కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు . ఈ సందర్భంగా సోమవారం రోజున నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు . ఇటీవల కొన్ని గ్రామాలను నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేయగా , ఆ గ్రామాల ఓటర్లను రెండు ,మూడు వార్డుల్లో వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు . గ్రామాల విలీనం తో ఒకవైపు ప్రజలు ఉపాధి కోల్పోగా ,ఇది చాలదన్నట్టు ప్రజలను మరింత అస్థిరపరిచేందుకు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు .అదే రకంగా పట్టణంలోని జ్యోతిబాసు నగర్ , కారల్ మార్క్స్ కాలనీలో చాలా ఏళ్లుగా సమస్యలు వెంటాడుతున్నాయని ఈ సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గాలు ఘోర వైఫల్యం చెందారన్నారు .ఇప్పటికైనా కాలనీలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను వెంటనే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు . లేనిపక్షంలో దశలవారి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూక్ , పట్టణ నాయకులు భైరబోయిన నరసయ్య ,బెజ్జంకి పుష్పనీలా , జన్ను విజయ తదితరులు పాల్గొన్నారు .

# బాల్యవివాహాల నిర్మూలన అందరి బాధ్యత





### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి.రజిని

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 09 (నిజం చెపుతాం)బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు సోమవారం వనపర్తి జిల్లాలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆశా వర్కర్లు అయినటువంటి పారా లీగల్ వాలంటీర్లతో సమావేశం ఏర్పరిచారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాలు బాల కార్మికుల నుండి బాలబాలికలను రక్షించేందుకు మరియు ప్రజలలో అవగాహన కల్పించేందుకు అన్ని రకాలుగా పాటుపడాలి అని సూచించారు. అదేవిధంగా 14.6.2025 నాడు జరగబోయే లోక్ అదాలత్ గురించి ప్రజలలో అవగాహన కల్పించేందుకు వారికి కారాపత్రాలను అందించాలని పారాలిగల్ వాలంటీర్స్ కి సూచించారు.

# దివ్యాంగులకు ట్రై సైకిళ్లు,వీల్ చైర్స్ పంపిణీ చేసిన చేతన ఫౌండేషన్...

బయ్యారం:జూన్. 09.(నిజం చెపుతాం)చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సోమవారం చేతన ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లబ్ధిదారులకు ట్రై సైకిళ్లు,వీల్ చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు,వారిని గొప్పగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగపడుతుందనీ సామాజికంగా బాధ్యత కలిగిన సంస్థల నుంచి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి అని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ అనిల్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమమే మా చేతన ఫౌండేషన్ లక్ష్యం. ఈ సాధనాల ద్వారా వారు స్వతంత్రంగా జీవించాలనే ఉద్దేశంతో మేము ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని




అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పసుమర్తి రంగారావు,దొడ్డ సీతారామయ్య,చంద్రకాని నవీన్,మాదినేని నరసింహారావు,షేక్ రషీద్, స్వరూప్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలను సందర్శించిన జీ.ఎం ఎడ్యుకేషన్ జీ.శ్రీనివాస్

రామగుండం జూన్ 9, (నిజం న్యూస్)ఆర్.జీ వన్ జీ.ఎం లలిత్ కుమార్.సింగరేణి ఉన్నత పాఠశాలలను హరిత పాఠశాలగా..మార్చుటకు ఏర్పాట్లు చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రటరీ జి.ఎం ఎడ్యుకేషన్ ( కార్పొరేట్) గూండా శ్రీనివాస్,సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్ 2 ను ఆకస్మిక తనిఖీ చేశారు. సింగరేణి ఉన్నత పాఠశాల పరిసరాలను అత్యున్నతంగా..ఉండేలా చూడాలని పాఠశాల పరిసరాలు ఎటు చూసినా, పచ్చదనముతో నిండి ఉండేలా,విరివిగా అధిక సంఖ్యలో..మొక్కలను నాటాలని పాఠశాల తరగతి గదుల వద్ద కూడా.. కుండీలతో మొక్కలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో..పర్సనల్



మేనేజర్ రవీందర్ రెడ్డి, డీ.జీ.ఎం ఫారెస్ట్ కర్ణ, సీనియర్ పి.ఓ హనుమంతరావు,సివిల్ సూపర్వైజర్ రామ్ చందర్ పాల్గొన్నారు.

# బయ్యారం మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య తిరేదెప్పుడు..

బయ్యారం:జూన్. 09.(నిజం చెపుతాం)బయ్యారం మండలకేంద్రంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తుందని ట్రాఫిక్ సమస్య వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి అనుకొని డ్రైనేజీలు ఉన్నా డ్రైనేజీలు దాటుకొని ప్రధాన రహదారికి ప్రక్కనే వ్యాపారులు సిమెంట్ రేకులు, డ్రమ్ములు, కరెంట్ పైపులు,వివిధ రకాల సామాన్లు, డ్రైనేజీ ధాటి రోడ్డు పైనే ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు షాప్ ముందు స్థలంలో ఫుట్ పాత్ పైన వ్యాపారం చేసే వారికి కిరాయిలకు ఇస్తూ రోడ్డు మరింత ఇరుకుగా మారుస్తున్నారు. ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారి నేషనల్ హైవేగా ప్రకటించినా వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్ సెంటర్లో వాహనాలు తీసుకొచ్చి పార్కింగ్ చెద్దామన్నా ఫుట్ పాత్ పై వ్యాపారులు చేసే వారు వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం. అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. రామాలయం సెంటర్ నుండి జగ్గుతండా సంత రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టే ద్విచక్ర వాహనాలు,తోపుడుబండ్లు,కూరగాయాల వ్యాపారాలు చేసుకునే వారు,ఫ్రూట్స్ షాప్, పాన్ షాప్ వారు రోడ్డుపైనే తమ వ్యాపారాలను కొనసాగిస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి




మెయిన్ రోడ్డుపై వ్యాపారాలు చేసే వారికి కొత్త పేట గంధంపల్లి సంతను వేరే చోటికి మార్చినట్లు బయ్యారం మండల కేంద్రంలో కూడా వ్యాపారులకు వేరే దగ్గర స్థలం చూపించి బయ్యారం మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలో ప్రధాన బ్యాంకుల దగ్గర పార్కింగ్ స్థలం లేక బ్యాంక్ ఖాతాదారులు తమ వాహనాలను రోడ్డు పైనే పార్కింగ్ చేస్తు ఉంచడంతో ట్రాఫిక్ సమస్య అధికమవుతుందని అంటున్నారు. మెయిన్ రోడ్డు వద్ద దుకాణాల ఎదుట తోపుడు బండ్లు పెట్టించి నెలకు వారి వద్ద కిరాయి వసూలు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కల్గిస్తున్నారనీ పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా రోడ్డుపై వెళ్లే వాహనాలు అదుపుతప్పి మనుషులకు ఎలాంటి ప్రమాధాలు జరగకముందే సంబందిత అధికారులు స్పందించి ట్రాఫిక్ కు అంతరాయం కల్గిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అడ్డగోలుగా వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

### - జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బిఎస్పి అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్.
### - ప్రతి గ్యాస్ బిల్లుపై అదనంగా 100 రూ.లు వసూలు.
### - హోటల్లు బేకరీలలో నిల్వ ఉంచుతున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 9: బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ పి.అశోక్ కుమార్ కి జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్ డెలివరీ సమయంలో ఆన్లైన్లో బుక్ చేసిన రవాణ చార్జీల పేరుతో వినియోగదారుల నుండి అదనంగా 100 రూ" వరకు వసూలు చేస్తున్నారని, రిసిప్ట్ బిల్లు అడుగుతే ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వినియోదారులకు అందుబాటులో ఉంచకుండా కమర్షియల్ సిలిండర్లకు బదులు ఇండ్లలో వాడే సిలిండర్లను హోటల్స్ బేకరీ షాపులలో నిల్వ ఉంచుతూ ప్రజలకు సకాలంలో



అందించకుండా ఇబ్బందులు గురిచేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని దళారులను గుర్తించి వారి లైసెన్సులు రద్దు చేసి ప్రజలను వారి నుండి కాపాడాలని వారితో కుమ్మక్కైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ వేల్పుగొండ మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

### - బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) జూన్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,




గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, సి.ఎస్ కే. రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి



ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికీ బోనాల మొక్కులు...

బయ్యారం:జూన్. 09.(నిజం చెపుతాం)మండలంలోని వెంకట్రాంపురం పంచాయతీ పరిధిలో గొల్లలు తమ కులదైవమైన గంగమ్మ తల్లి ఆలయంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద గొల్ల జక్కుల దేవేశ్వరరావు,సారక గొల్ల దిద్దిరామయ్య ఆద్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలు చెల్లించి,డప్పు సప్పుడులతో నైవేద్యాన్ని సమర్పించి,తమ మొక్కులు చెల్లించారు,ఈ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా రావాలని,పాడి పంటలు సమృద్ధిగా కలగాలని,దేవత చల్లగా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకొని ఆనందంగా పండుగ జరుపుకున్నారు. గంగమ్మ తల్లి వేడుక సందర్భంగా గొల్లలు తమ బంధువులను పిలిపించుకొని వేడుకలను ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిడ్డి వీరబాబు,తిరుమలేశు, విడబోయిన అంజయ్య,కసినబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం..



రామగుండం ఆర్ సి, జూన్ 9,(నిజం న్యూస్) ప్రో. జయశంకర్ బడిబాట(09 జూన్ 2025)లో భాగంగా..ఎం.పీ యుపిఎస్ లక్ష్మీపూర్ వార్డ్ సభ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో..భాగంగా ప్రభుత్వ పాఠశాలలో బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,పాఠశాల అభివృద్ధి లో అందరు పాలు పంచుకోవాలని దానికి సరైన ప్లానింగ్ తో ముందుకువెళ్లాలని లక్ష్మీపూర్ అర్బన్ పీ హెచ్ సి సెంటర్ పీహెచ్ఎం శ్రీమతి.ఎన్.పారిజాతం మేడం సూచించారు.ఈ మాజీ కార్పొరేటర్ కందుల సతీష్,పాఠశాల అభివృద్ధి లో తనవంతు సహాయ సహాకారాలు అందిస్తానని తెలిపారు.ఈ సమావేశంలో..గ్రామ పెద్దలు,వార్డ్ ప్రజాపతినిధులు,పాఠశాల ఏ ఏ బి సి చైర్మన్, సభ్యులు,పీ హెచ్ సి సెంటర్ సిబ్బంది,ఆశ కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్స్,విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ప్రధానోపాధ్యాలు జీ .సూర్యనారాయణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భూభారతి లో భూమి సమస్యలు పరిష్కారం

**- వేలేరు మండలం ఎమ్మార్వో హెచ్ కోమి**



వేలేరు జూన్ 9(నిజం న్యూస్ ) హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామములోని (ఎంపీపీఎస్ )ప్రాథమిక పాఠశాలలో వేలేరు మండలం ఎమ్మార్వో హెచ్ కోమి రెవెన్యూ సదస్సు కన్నారం గ్రామంలో నిర్వహించారు. కన్నారం గ్రామములోని ప్రజలు భూమి సమస్యలు ఉంటే భూ భారతిలో సాదబైనామాలు,కొనుగోలు పత్రాలు లింకు డాక్యుమెంట్తో సహా జతపరచి ఎమ్మార్వోకు దరఖాస్తు సమర్పించుకోవలన్నారు. ఈ రోజు మొత్తం రెవెన్యూ సదస్సులో 68 దరఖాస్తులు అప్లై చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ హేమానాయక్,రెవెన్యూ అసిస్టెంట్ రవి, సర్వేయర్ కవిత రికార్డు అసిస్టెంట్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ రోహన్,శంకర్. నర్సింహులు,కుమారస్వామి,కనుకవ్వ ,రెవెన్యూ బృందం పాల్గొన్నారు.

# బిర్సా ముండా స్ఫూర్తితో ఆదివాసి హక్కుల రక్షణకై పోరాడాలి




**- గుగులోతు కిషన్ నాయక్.**

**-గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 9,( నిజం చెబుతాం న్యూస్).మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివాసి పోరాట యోధుడు బిర్సా ముండా 125వ వర్ధంతి నీ దళిత, గిరిజన, ప్రజా సంఘాల వామపక్ష పార్టీల సారథ్యంలో బిర్సా ముండా వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, ఈ దేశంలో మొట్టమొదటిసారిగా బ్రిటీష్ వలస పాలకుల సామ్రాజ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది ఆదివాసి లేనని అందులో ముందు వరుసలో ఉన్నది బిర్సా ముండా అని, భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జల్, జంగిల్, జమీన్ కోసం బిర్సా ముండా ఆదివాసీలందర్నీ ఏకం చేసి ఆదివాసులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఆదివాసి ప్రజల పై జరుగుతున్న అణిచివేత దోపిడీపై బ్రిటిష్ పాలకుల పై తిరుగుబాటు చేసిన గొప్ప వీరుడు అని కొనియాడారు. ఆదివాసులకు అడవిపై, భూమిపై సర్వహక్కులు తమవేనని అజ్ఞానంలో ఉన్న ఆదివాసి సంతాలు, ముండా తెగలకు చైతన్యపరిచి సంతాల్, శివ కాల్ విప్లవాల స్ఫూర్తితో బ్రిటిష్ వాళ్ళను గడగడలాడించిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు, ఆదివాసి వీరుడు భగవాన్ బిర్సా ముండా. ఆయన అతి చిన్న వయసులోనే 25 సంవత్సరాలకే జైల్లోనే దేశ ప్రజల విముక్తి కోసం వీర మరణం పొందిన గొప్ప వీరుడు, అనేక రాష్ట్రాలలో బిర్స ముండను భగవానుగా కొలుస్తారని, బిర్సాముండా స్ఫూర్తితో ఆదివాసుల హక్కుల కోసం, రక్షణ కోసం ఆదివాసుల చట్టాలను కాపాడుటకు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు, వామపక్షవాదులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి మాస్ లైన్ న్యూ డెమొక్రసీ కార్యదర్శి,గుజ్జు దేవేందర్ ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుగులోతు హరి నాయక్ జాతీయ కార్యదర్శి, గుగులోత్ భీమా నాయక్ రాష్ట్ర అధ్యక్షులు, రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి న్యాయవాదులు వాసం ఆనంద్, మోహన్ నాయక్ పి మధు పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి, డీబీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పోలేపాక వెంకన్న, బీఎస్పీ రాష్ట్ర నాయకులు మంద శశి, ఉపాధ్యాయ సంఘం నాయకులు నాగమణి, శంకర్, సుబ్రహ్మణ్యం పాల్గొని బిర్సాముండా చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

# సామాజిక న్యాయం పాటించి అన్ని కులాలకు పదవులు కేటాయించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం...





**- కాంగ్రెసు పార్టీ అంటేనే ప్రజల పార్టీ...**

**- ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య.**

బయ్యారం:జూన్. 09.(నిజం చెప్తాం) రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఏఐసీసీ,టీపీసీసీ కమిటీలు సామాజిక న్యాయం ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు ఈరోజు బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకట్ స్వామి లకు, మంత్రివర్గంలో చోటు కల్పించడం గొప్ప విషయమని డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్ కు, డిప్యూటీ స్పీకర్ పదవి బాధ్యతలను ఇవ్వడం మన మహబూబాబాద్ జిల్లాకు అదృష్టంగా భావించాలని అన్నారు. కాంగ్రెసు పార్టీ అంటేనే ప్రజలపార్టీని,బీ సీ కులగణన పద్దతిలో అన్ని కులాలకు సమానంగా పదవులు కేటాయించడం కాంగ్రెసు పార్టీకే సాధ్యమని ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖార్ గే , సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు,ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.. అనంతరం గురుమళ్ళే మాజీ సర్పంచ్ వజ్జ సమ్మయ్య గారి కూతురు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గారు ఈ రోజు వారి ఇంటికి వెళ్లి వజ్జ సమ్మయ్య గారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వినోభానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల ఉప్పలయ్య గారు కొద్ది రోజుల క్రితం మోకాళ్ళ సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఉప్పలయ్య గారిని పరామర్శించి తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ట్రీట్మెంట్ కు సంబంధించి మెడికల్ బిల్స్ తో సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయాలని సూచించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య , ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ వెల్బుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖ్య ప్రవీణ్ నాయక్, కిషన్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శీను, తాడబోయిన ప్రభాకర్, చెరుకుపల్లి నరసయ్య, బరిగల ఉపేందర్,ప్రదీప్, లింగయ్య, సుమన్, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# టి యు సి ఐపెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా.. తోకల రమేష్ ప్రధాన కార్యదర్శిగా ఈసంపెల్లి రాజేందర్ ఎన్నిక

రామగుండం జూన్ 9,( నిజం న్యూస్) తేదీ:08 జూన్ 2025 నాడు,గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా ప్రథమ మహాసభలో.. అధ్యక్షులుగా తోకల రమేష్,కార్యదర్శిగా ఈసంపల్లి రాజేందర్,గౌరవ అధ్యక్షులుగా గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఎన్నిక కావడం జరిగింది.ఉపాధ్యక్షులుగా గూడూరి వైకుంఠం,మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య సహాయ కార్యదర్శిగా ఆవిఫ్ శంకర్,పుల్లూరి నాగభూషణం,తూళ్ల శంకర్,కోశాధికారిగా ఇనుగాల రాజేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బుషిపాక దేవయ్య, మాటేటి పోషం,కలువల రాయమల్లు,కార్యవర్గ సభ్యులుగా మాట్ల సమ్మయ్య,పులిపాక రాజేందర్,చిలుక రాజు,జి నరేష్ లతో మొత్తం 17 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా..మహాసభ ఈ క్రింది తీర్మానాలను చేయడం జరిగింది.మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ (ఎన్ యు) తక్షణమే నిలిపివేయాలి.స్కీం వర్కర్ లందరికీ కనీస వేతనాలు చట్టప్రకారం హక్కులు అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయకుండా నిలిపివేసిన జీవోలను వెంటనే గెజిట్ చేయాలి.పెద్దపెల్లి జిల్లా పరిధి కార్మికులందరినీ బి గ్రేడ్ పరిధిలోకి చేర్చి బి గ్రేడ్ వేతనాలను అమలు చేయాలి.నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలిపివేయాలి. పని గంటల పెంపు,అధిక పని భారాన్ని వెంటనే నిలిపివేయాలి.జూన్ 20,21తేదీలలో.. నిజామాబాద్







జిల్లా కేంద్రంలో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని, పెద్దపెల్లి జిల్లా మహాసభ కార్మిక వర్గానికి పిలుపునిచ్చింది.

# గోదావరిఖని నుండి, అరుణాచల దేవస్థానానికి ప్రత్యేక ఏసీ బస్సును ప్రారంభించిన కరీంనగర్ ఆర్.ఎం ఈ.డిలు

రామగుండం ఆర్ సి,జూన్ 9, (నిజం న్యూస్) అరుణాచలం గిరి ప్రదక్షణకు వెళ్ళు..భక్తుల సౌకర్యం కరీంనగర్ రీజియన్ లోని,ప్రజల అభీష్టంమేరకు,గోదావరిఖని నుండి,తమిళనాడులోని,అరుణాచల పుణ్యక్షేత్రానికి ప్రత్యేక రాజధాని ఏసి బస్సును ఏర్పాటు చేయడం జరిగింది.తేదీ:9 జూన్ 2025 సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు,గోదావరిఖనిలో కరీంనగర్ ఆర్.ఎం బి.రాజు మరియు ఈ.డీ పి.సోలోమాన్ రాజధాని,ప్రత్యేక ఏసి బస్సును ప్రారంభించారు.బస్సు ప్రారంభోత్సవానికి ముందు..వన మహోత్సవంలో భాగంగా..గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా,ఆర్ ఎం,ఈ డి.ఎం.మొక్కలు నాటారు.ఆర్.ఎం మరియు ఈ.డీ మాట్లాడుతూ... ప్రయాణికులకు కోరుకున్న విధముగా బస్సులు నడిపే విధంగా చేస్తామని ఆయన అన్నారు.అదే కాకుండా మన రాష్ట్రంలో ఇతర పుణ్యక్షేత్రాలకు కూడా ప్రత్యేక బస్సులు నడిపిస్తామని,అన్నారు.కరీంనగర్ రీజియన్ లోని అన్ని డిపోల నుండి,పవిత్రమైన పుణ్యక్షేత్రాలకు బస్సులు నడిపిస్తామని ఆయన అన్నారు.ప్రయాణికులు కోరుకున్న విధముగా...మన రాష్ట్రంలో గల పుణ్యక్షేత్రాలకు ఒక్కరోజు,లేదా రెండు రోజుల దర్శనానికి కూడా,బస్సులు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.ఆర్టీసీలో బస్సు ప్రయాణం సురక్షితమైనది, సులభమైనది,ఎటువంటి ప్రమాదాలు కలగకుండా..ప్రజలను క్షేమంగా తీసుకువెళ్లి,తీసుకువచ్చే బాధ్యత ఆర్టీసీ ఎంతో నిపుణులైన డ్రైవర్లు,కండక్టర్లు







తో..నడపడం జరుగుతుంది. ప్రయాణికుల వారి,వారి గమ్య స్థానాలను చేరుస్తూ.. ప్రజలలో మంచి పేరు, తెచ్చుకున్న మన ఆర్టీసీ సంస్థ ఇకముందు కూడా,ఇదేవిధంగా ప్రయాణికులను ఎటువంటి ప్రమాదాల బారిన పడకుండా..గమ్య స్థానాలను చేరుస్తుందని,ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో..డిపో మేనేజర్ ఎం. నాగభూషణం,అసిస్టెంట్ మేనేజర్ గీత కృష్ణ,బస్ స్టేషన్ మేనేజర్ అమృత,టి ఐ టు.లింగయ్య,ఆఫీస్ స్టాఫ్,ఇతర ఉద్యోగులు, మెకానికులు,కండక్టర్లు, డ్రైవర్లు,ఈ కార్యక్రమం లో ..అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ బస్సు పెద్దపల్లి నుండి మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు,కరీంనగర్ నుండి,సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు, బయలుదేరుతుంది. కరీంనగర్ నుండి అరుణాచలం పుణ్యక్షేత్రానికి వెళ్ళు క్రమంలో..భక్తులకు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక దేవస్థానం మరియు శ్రీ మహాలక్ష్మి టెంపుల్/గోల్డెన్ టెంపుల్..వేలూర్ దర్శనం చేసుకును అవకాశం ఉంటుంది.ఈ బస్సు తేది:10-6-2025 మంగళవారం రోజు,రాత్రి అరుణాచలం చేరుకుంటుంది.అరుణాచలం గిరి ప్రదర్శన అనంతరం..తేదీ: 11-6- 2025 రోజు సాయంత్రం, మూడు గంటలకు బయలుదేరి,తిరుగు ప్రయాణంలో..శ్రీ జోగులాంబ దేవస్థానం అలంపూర్ మీదుగా..తేదీ 12 6 2025 సాయంత్రం 6 గంటలకు కరీంనగర్-గోదావరిఖనికి చేరుకుంటుంది.ఈ ప్రత్యేక బస్సులో.. గోదావరిఖని నుండి, పెద్దలకు 5,900 రూ. పిల్లలకు 5,550కరీంనగర్ నుండి,పెద్దలకు 4,900 రూ.పిల్లలకు 4,650 రూ.వివరాల కోసం ఆర్టీసీ వెబ్సైట్ సంప్రదించగలరు.సెల్.7013504982,7989847927 కాల్ చేయగలరు.

# ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి..

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్9,( నిజం చెప్తా%శీ% న్యూస్)సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారి, ప్రజల నుండి వినతులను స్వీకరించారు.వివిధ సమస్యల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారి పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు, ఈ సోమవారం రెవెన్యూ శాఖ ( 33) పోలీస్శాఖ-09,మండల ప్రజా పరిషత్-04,%ణ=ూ - 03,ఐఖీ× - 03,ూఖాజుూ×దీ+ -04,ూ జూ%05,మున్సిపాలిటీ -03, తదితర శాఖలు కలిపి (87) ధరకాస్తులు వచ్చాయని తెలిపారు,ఈ ప్రజావాణి లో జెడ్పీ సీఈఓ పురుషోత్తం , డి.ఆర్.డి.ఏమధుసూధనరాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు,బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, డిపిఓ విజయనిర్మల, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, డి.పి.ఓ హరిప్రసాద్, డి.డబ్ల్యు.ఒ ధనమ్మ, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత,ఎల్.డి.ఎం ఆర్.సత్యనారాయణ మూర్తి, ఎస్సీ, మైనార్టీ శ్రీనివాసరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మెడిసిన్ చదువుతున్న విద్యార్థినికి ఆర్థిక సహాయం



రామగుండం జూన్ 9, (నిజం న్యూస్) సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుల సహకారంతో.రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ గాంధీనగర్ కు చెందిన గద్దలసాయి సుదీక్షకు 40 నెలల నుండి ప్రతినెల మొదటి వారంలో 2,000 రూపాయల ప్యాకెట్ మనీ అందజేస్తున్న మడిపెల్లి మల్లేష్. సోమవారం రోజున గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. సాయి సుదీక్ష తండ్రి కి 2,000 రూ.ల చెక్ ను అందజేశారు. అనంతరం మల్లేష్ మాట్లాడుతూ...గత 40 నెలల నుండి సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో సాయి సుదీక్ష కు ప్రతినెల మొదటి వారంలో 2,000 రూ.లు అందజేయడం జరుగుతుందని,ఈ నెలతో..41వ నెల అవుతుందని,సాయి సుదీక్ష చదువు పూర్తి అయే వరకు అమ్మాయికి ప్యాకెట్ మనీ అందజేస్తామని మడిపల్లి మల్లేష్ తెలిపారు.ప్రతినెల సేవా స్ఫూర్తి ఫౌండేషన్ కు సహకారం అందిస్తూ..ముందుకు నడిపిస్తున్న మా ఫౌండేషన్ సభ్యులందరికీ సాయి సుదీక్ష తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ అన్నారు.

## తెలంగాణ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ గెలుపొందిన క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) జూన్ 9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సోమవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా క్రీడల అధికారి తులా రవి ఆధ్వర్యం లో రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను కలెక్టర్ శాలువ తో సత్కరించి అభినందించారు.నల్గొండ జిల్లాలో నకిరేకల్ మండలం మంగళ పల్లి క్రీడా మైదానంలో



ఈనెల 04 నుండి 06 తేదీల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ బాలికల టీం గోల్డ్ మెడల్ , వరంగల్ బాలుర టీం సిల్వర్ మెడల్ గెలుపొందారు.ములుగు జిల్లా హ్యాండ్ బాల్ క్రీడాకారులు జాడి.రాధిక గోల్డ్ మెడల్, ఎండి, ఇమ్రాన్, జాడి వాసు సిల్వర్ మెడల్స్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుతంజిల్లా స్పోర్ట్స్ అధికారి సర్దార్ సింగ్ , జూనియర్ అసిస్టెంట్ లావణ్య, కుమారి, హ్యాండ్ బాల్ కోచ్ పర్వతాల కుమారస్వామి,రెజ్లింగ్ కోచ్ సతీష్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు ఉపకరణ సదుపాయాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి.

ఏటూరునాగారం(ములుగు)జూన్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: తెలంగాణ ప్రభుత్వం వికలాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వికలాంగులకు ఉపకరణ సదుపాయాల మంజూరు చేపట్టేరు. కావున అర్హత కలిగిన వికలాంగులు %ఫ్ట్రజూం:7/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా తమ దరఖాస్తులు సమర్పించాలి.దరఖాస్తు సమర్పణకు 07-06-2025 నుండి 18-06-2025 వరకు ఆన్లైన్ ద్వారా మాత్రమే అవకాశం ఉంటుంది ,ప్రతి దరఖాస్తునికి ఒక సదుపాయ ఉపకరణము మాత్రమే మంజూరు చేయబడును. కావున దరఖాస్తుదారులు అవగాహనతో, జాగ్రత్త తీసుకొని తమ దరఖాస్తు ఆన్లైన్ చేసుకోవాలి.ఎటువంటి సందేహాలు ఉన్న దివ్యాంగుల హెల్పలైన్ 155326 మరియు 9550135694 నెంబర్ కి కాల్ చేసి కూడా తెలుసు కోవచ్చును అని జిల్లా సంక్షేమ అధికారి టి . రవి ప్రకటన లో తెలియచేసారు.ఈ సంవత్సరం ములుగు జిల్లాకి కేటాయించిన పరికరాల వివరాలు రెట్రోఫిట్టేడ్ స్కూటీలు -14, బ్యాటరీ వీల్ చైర్స్ -4,మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్- 6,హైబ్రిడ్ వీల్ చైర్లు-1 ,లాప్ టాప్స్ -5 ,5 జి స్మార్ట్ ఫోన్ - 1,ట్రై సైకిల్స్ -2 ,వీల్ చైర్స్ -2, చేతి కర్రలు -7 ,వినికిడి యంత్రాలు - 1,స్మార్ట్ కేన్స్ -4 ,ఎమ్ సి ఆర్ చెప్పల్స్ - 4 కావున ములుగు జిల్లా లోని వికలాంగులు ఎ యొక్క అవకాశాన్ని వినియోగించుకోగాలరని జిల్లా సంక్షేమ అధికారి టి.రవి తెలియజేయడం జరిగింది.

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండివచ్చినఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 31 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 21, భూ సమస్యలు 04, ఇతర శాఖలకు సంబంధించినవి 06 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలనిఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని బూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను వెంటనే రద్దు చేయాలి

**- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుల ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు**
**- డివిజనల్ పోలీసు అధికారుల ముందు ఫోర్జరీ డాక్యుమెంట్ల విషయం ఒప్పుకున్నది నిజం కాదా ? బిభూకబ్జాలకు పాల్పడి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పాలైన ప్రమోద్ రెడ్డి వారి అనుచరులను వెంటనే రిమాండ్ కు తరలించాలి**
**- జిల్లా పోలీసు వ్యవస్థకు దొరికిన దొంగ. రెవిన్యూ, మున్సిపాలిటీ ఉద్యోగులకు ఎందుకు దొరకడం లేదు .**
**- లంచాలకు అలవాటు పడ్డ రెవిన్యూ, మున్సిపాలిటీ ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలి .**
**- అక్రమంగా తీసుకున్న గృహ నిర్మాణ అనుమతులను వెంటనే రద్దు చేయాలి.**
**- గిరిజనులకు న్యాయం చేయాలి .**
**- లేనియెడల వేల మందితో మానుకోట మున్సిపాలిటీ ముట్టడి చేస్తాం .**
**బోడ రమేష్ నాయక్**
**- లంబాడి హక్కుల పోరాట సమితిలి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్.**
**- భూ బాధిత గిరిజన లంబాడి కుటుంబ సభ్యులు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 9, (నిజం చెపుతా%శీ% న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ కలెక్టర్ వీర బ్రహ్మాచారి కి సోమవారం వినతి పత్రం అందించిన స్థానిక లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సభ్యులు, గిరిజన లంబాడి కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ, మహబూబాబాద్ మండలం శనిగపురం రెవెన్యూ వీరారం తండా కు చెందిన భూక్య శ్రీను మాజీ వార్డ్ కౌన్సిలర్ , వారి కుటుంబానికి చెందిన భూములు సర్వేనెంబర్ 275, 278, 279 లలో సుమారుగా 30 ఎకరాల భూమిని ఉన్నత స్థానంలో ఉన్న , అగ్రవర్ణానికి చెందిన డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి వారి అనుచరులతో కలిసి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి రెవెన్యూ వ్యవస్థను తప్పుదోవ పట్టించి రెవిన్యూ ఉద్యోగులను, మున్సిపాలిటీ ఉద్యోగులను లక్షల రూపాయలలో డబ్బులు ఇచ్చి అక్రమ మార్గంలో ఎటువంటి గృహ నిర్మాణ అనుమతులు లేకుండా ప్రమోద్ హెూమ్స్ పేరుతో గృహ నిర్మాణాలు చేపడుతున్నారు.కబ్జా చేసిన భూములో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్మాణడక్టర్ జే ప్రమోద్ రెడ్డి గిరిజన భూములను కబ్జా చేసుకుని అందులో ఎటువంటి స్కూల్ నిర్మాణ అనుమతులు లేకుండా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో బూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను నిర్మించారు. సాధారణంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు సంబంధించిన లోగో లో డీపీఎస్ పేరును కలిగి ఉంటుంది. కానీ మహబూబాబాద్ లో బూటకపు డిపిఎస్ఇ అనే పేరుతో లోగోను ఏర్పాటు చేసుకొని ఈ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రజలను మోసం చేస్తూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో లక్షల రూపాయలలో ఫీజులు వసూలు చేస్తూ ఈరోజు బూటుకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభిస్తున్నారు దయచేసి జిల్లా విద్యాశాఖ అధికారి అక్రమంగా నిర్మించిన ఈ స్కూలు పర్మిషన్ ను వెంటనే రద్దుచేసి ఈ డి పి ఎస్ స్కూల్ పై సమగ్ర విచారణ జరిపించి ఈ స్కూలును మూసివేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గిరిజనుల భూములు కబ్జాకు పాల్పడినందుకు డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుఈ భూముల విషయంలో భూక్య శ్రీను, వారి కుటుంబ సభ్యులు జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ని ఆశ్రయించగా వారు జిల్లా పోలీస్ యంత్రాంగానికి పూర్తిస్థాయిలో విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేయగా జిల్లా పోలీసు యంత్రాంగం వారు సమగ్ర విచారణ జరపడంతో డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి మరియు వారి అనుచరులు గిరిజనుల భూములను కబ్జాకు పాల్పడ్డారని, ఫోర్జరీ డాక్యుమెంట్లతో భూములను కొనుగోలు చేసి అక్రమంగా ప్లాట్లుగా తెల్ల పేపర్ పై గీతలు గీసుకొని అక్రమంగా గృహ నిర్మాణ అనుమతులు పొంది అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని రుజువు కావడంతో జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి తో పాటు వారి అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు క్రిమినల్ కేసు నమోదు కావడం జరిగిందన్నారు. అట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 68/2025, క్రిమినల్ కేసు ఎఫ్ఐఆర్



నెంబర్ 113/2025. భూ కబ్జాలకు పాల్పడ్డ ప్రమోద్ రెడ్డి తో పాటు వారి అనుచరులను వెంటనే రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు.జిల్లా పోలీసు వ్యవస్థకు దొరికిన దొంగ. రెవిన్యూ మున్సిపాలిటీ ఉద్యోగులకు ఎందుకు దొరకడం లేదు లంచాలకు కక్కుర్తి పడుతున్న రెవెన్యూ , మున్సిపాలిటీ అధికారులు మహబూబాబాద్ లో ఉన్నటువంటి జిల్లా కలెక్టర్ రెవిన్యూ, మున్సిపాలిటీ అధికారులు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ కేవలం లంచాలకు ఆశపడి ఎటువంటి రెవిన్యూ రికార్డులు పరిశీలించకుండా లక్ష రూపాయలు ఇస్తే ఎటువంటి భూములకైనా గృహ నిర్మాణ అనుమతులు ఇస్తున్నారు. అదేవిధంగా ఐదు లక్షల రూపాయలు ఇస్తే నాలా కన్వర్షన్, లేఅవుట్ పర్మిషన్లు ఇస్తున్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ 30 రోజులలో భూక్య శ్రీను వారి కుటుంబ సభ్యులకు చెందిన భూముల రెవిన్యూ రికార్డులను సమగ్రంగా విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేసిన కూడా ఇక్కడ ఉన్నటువంటి మున్సిపాలిటీ అధికారులు రెవెన్యూ అధికారులు డబ్బులకు ఆశపడి దాదాపు 30 రోజులు దాటినా కూడా ఎటువంటి విచారణ చేయడం లేదు. కేవలం వారికి డబ్బులు ఇస్తేనే పనిచేయడంజరుగుతుందన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కబ్జా కు గురైన గిరిజనుల భూముల విషయంలో సమగ్ర విచారణ జరిపించి గృహ నిర్మాణ అనుమతులు లేని నిర్మాణాలను తొలగించి గిరిజన ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో మానుకోట మున్సిపాలిటీ ని వేల మందితో ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ, కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, భూక్య శ్రీను నాయక్, భూక్య లాల్ సింగ్ నాయక్, భూక్య రవీందర్ నాయక్, మల్సూర్ నాయక్, బిక్షం నాయక్, కిరణ్ నాయక్, సంతోష్ నాయక్, వీరేందర్ నాయక్, రూప్లి బాయి, శాంతి, తార, కల్పన, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

మహబూబాబాద్ జూన్, 9, టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్) రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి జూన్ 12 న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలబడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత



కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారుగ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపులలో చేర్పించాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు.బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక



విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిడబ్ల్యుఓ ధనమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారులు, రాజేశ్వర్, అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం (నిజాం రిపోర్టర్)జూన్ 9 చేనేత బాధిత కుటుంబానికి వైసిపి నాయకులు సోమవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. చేనేత కార్మికడు అనారోగ్యం కారణంగా రాపర్తి అప్పన్న ఇటీవల కాలంలో మృతి చెందడంతో కాకినాడ మాజీ ఎంపీ పిఠాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వంగగీత ఆదేశాల మేరకు వైసీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, రాష్ట్ర నాయకులు రావు చిన్నారావు వాకతిప్ప గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు రాపర్తి అప్పన్న కుటుంబ సభ్యులకు నిత్యవసర వస్తువులు, బియ్యం, తోపాటు ఆర్థిక సహాయని అందించారు మృతుని కుటుంబానికి వైసిపి పార్టీ అండగా ఉ ఒటుందని నాయకులు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలని దొరబాబు, రాపర్తి శ్రీను, టీ శ్రీను,అనాలా గోవిందరావు, పిఠాపురం నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు గోపి హరిబాబు తదితరులు పాల్గొన్నారు కుటుంబ సభ్యులకు నిత్యవసర వస్తువులు అందిస్తున్న వైసిపి నాయకులు

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) జూన్: 09 చిలకలూరిపేట: సరైన ఆహారపు అలవాట్లు, మానసిక ఆరోగ్యం, శారీరక వ్యాయామం తో అనేక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని ప్రముఖ హోమియో వైద్యురాలు డాక్టర్ ఉమాదేవి సిద్దాబత్తున చెప్పారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, ఉమాస్ హోమియో క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని సుగాలీకాలనీలో సోమవారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పిల్లల, మహిళల ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, చర్మ సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలకు 80 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేసి, వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ చెడిపోయిన జీవనశైలి, ఆహార పదార్థాల్లో కల్తీ, పెరుగుతున్న కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల చిన్నవయసులోనే తీవ్ర వ్యాధుల బారిన పడుతున్నారని వివరించారు. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా నిద్ర లేవడం, శారీరక శ్రమ చేయకపోవడం వంటి చెడు అలవాట్ల వల్ల శరీరం రోగాలకు నిలయంగా మారుతోందని తెలిపారు. శారీరకంగా చురుకుగా ఉండాలని, దినచర్యలో వ్యాయామం, ధ్యానం, యోగా లేదా మరేదైనా శారీరక శ్రమ తప్పక చేయాలని సూచించారు. హోమియో మందులు పనిచేసే విధానం, తీసుకొనే పద్ధతి గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఇన్నర్‌వీల్ సభ్యులు డాక్టర్ ఉమాదేవి,పార్ధసారథి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని, కార్యదర్శి నార్నే జయలక్ష్మి, సభ్యులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వాగు పోరంబోకు అసైన్డ్ భూములనుఅన్యాక్రాంతం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము

**- తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) జూన్:09చిలకలూరిపేట :మురికి పూడి గ్రామ పరిధిలోని వాగు పోరంబోకు అసైన్డ్ భూములు క్రయ విక్రయాలు జరిపిన అన్యాక్రాంతం చేసే ప్రయత్నం చేసిన ఆక్రమణలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం అని తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్ షేక్ మీడియా సమావేశంలో వెల్లడించారు.పేట రూరల్ మండల పరిధిలోని మురికిపూడి గ్రామములో ఉన్న బొటు వీరాంజనేయ స్వామి వారి గుడి వెనుక కొండ పక్కనే ఉన్న సర్వే నెంబర్ 33-1-%%11 లో 128 ఎకరాల 72 సెంట్లు వాగు పోరంబాకు స్థలము ఉంది , ఆ స్థలములో 68 ఎకరాలు సుమారుగా 1953 సంవత్సరములో 60 మంది పేద ప్రజలకు సాగు చేసుకుని నిమిత్తము పట్టాలు ఇచ్చి ఉన్నారు . మిగతా 60 ఎకరాలు గవర్నమెంట్ వారి ఆధీనంలో ఉంది . ఈ భూమిలో గ్రానైట్ నిలువలు ఉన్నాయి . అని పేద ప్రజలకు ఇచ్చిన 68 ఎకరాల పక్కనే గ్రానైట్ తవ్వుతుండగా గ్రామములోని కొంతమంది దొంగ పట్టాలు పుట్టించి 68 ఎకరాలలో మాకు కూడా పట్టాలు ఇచ్చినారు అని కోర్టు లో రిట్ పిటిషన్ వేసి ఉన్నారు.నిన్న ఉదయము మురికిపూడి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త అయిన జమ్మలమడుగు ఆదిబాబు, వయసు 50 సంవత్సరాలు కులము ఎస్సీ-మాల అను అతను జేసిబి తో 128 ఎకరాలు చుట్టూ మట్టితో కట్టలు వేసి గ్రామంలోని వైసీపీ నాయకులు ఆక్రమించే ప్రయత్నంలో ఉన్నారనే సమాచారంతో మధ్యాహ్నము 1:30 గంటలకు చిలకలూరిపేట మండల తహశీల్దార్ మహ్మద్ హుస్సేన్ షేక్ అసైన్డ్ భూములను పరిశీలించిన అనంతరంఇది వాగు పోరంబాక అసైన్డ్ భూమి ఎవరు కొనటానికి అమ్మటానికి వీలు లేదు అలా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆక్రమణలకు పాల్పడిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్ , రెవెన్యూ అర్ ఐ రమీజా , మండల సర్వేయర్ గ్రామ ప్రజలు మొదలైన వారు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాల మంజూరు బిల్లులో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- కాకినాడ స్పెషల్ సానిటేషన్ కార్మికుల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి**




కాకినాడ, జూన్ 9 (నిజం ప్రతినిధి): ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో (ఆప్కాస్) పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు మే నెల లో జీతాలు సగం సగం మాత్రమే పడ్డా యని, పారిశుద్ధ్య కార్మికులను చులకనగా చూస్తూవారికి మస్తర్లు వేయడంలో సచివాలయ హెల్త్ సెక్రటరీలు, ఇన్స్పెక్టర్ అలసత్వం వహించడం వల్ల, కేవలం వారి నిర్లక్ష్యం వల్ల వారికి జీతాలు తక్కువ పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు మరలా బిల్లు పెట్టినఅది వస్తాయో రాయో సమాచారం కూడా తెలియదని మున్సిపల్ కార్యాల చుట్టూ ప్రదర్శన చేయవలసి వస్తుందని వస్తుందని, బిల్లులో అలసత్వం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ,ముఖ్యంగా 12, 14 సర్కిల్లో పనిచేస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీలు , ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుని వారి జీతాల నుండి రికవరీ చేసి కార్మికులకు జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ గా సానిటేషన్ గా పనిచేస్తున్న కార్మికులకు 4 నెలలుగా జీతాలు మంజూరు కాలేదని, జీతాలు సకాలంలో మంజూరు లేక కార్మికులు అప్పులఇబ్బందులకు గురవుతున్నారని, కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ గారి జోక్యం చేసుకొని తక్షణమే స్పందించి వారికి జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పర్మనెంట్ ఎంప్లాయిస్ కి యూనిఫామ్, రైన్ కోట్స్, సబ్బులు, నూనెలు మంజూరు చేయాలని, సర్వీస్ పే స్కేల్ అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, జనపల్లి అప్పన్న, కటారి నాగేశ్వరరావు, కే రవీంద్ర, నాగేశ్వరరావు, సింగంపల్లి దుర్గ, గాది వరలక్ష్మి, ఎం అప్పారావు, లండ కావయమ్మ, దుర్గాప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు

# మావోయిస్టులతో కేంద్రం ఎందుకు చర్చలు జరపాలి

మచిలీపట్నం, జూన్ 9,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో వెంటనే చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేయటం ప్రజా స్వామ్యానికే విరుద్ధమని భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా మీడియా కన్వీనర్ ఘంటా సతీష్ కుమార్ నాయుడు విమర్శించారు.పోలీస్ దళాలు మావోయిస్టు శిబిరాలను స్వాధీన పరుచుకున్నప్పుడు పెద్ద ఎత్తున ఆయుధాలు దొరుకుతున్నాయని తెలిపారు.శాంతి యుతంగా ఉద్యమాలు చేసే వారితో చర్చలు జరపాలని డిమాండ్ చేయటంలో తప్పు లేదు కానీ,ఆయుధాలతో పోరాటాలు చేసేవారితో చర్చలు ఎందుకు జరపాలని ప్రశ్నించారు.పైగా అడవుల్లో ఉన్న సాయుధ బలగాల బేస్ క్యాంపులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేయటం మరీ విడ్డూరంగా ఉందని ఆరోపించారు.శాంతి కోసం తపన పడే వారితో మాట్లాడ వచ్చుకాని,ప్రభుత్వ ఆస్తులను ధ్వంశం చేసేవారితో చర్చలు జరపాలని కోరటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.పౌరహక్కుల సంఘాలకు తోడు కమ్యూనిస్టు నాయకులు కొందరు మావోయిస్టులకు మద్దతుగా మాట్లాడటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో మరే ఇతర పార్టీలు ఈ విధంగా మాట్లాడవని,కేవలం కమ్యూనిస్టు పార్టీ ల నాయకులే ఈ విధంగా మాట్లాడుతున్నారని ధ్వజ మెత్తారు.అందుకే ఈ పార్టీలు ప్రజాదరణ కోల్పోయాయని అన్నారు.ప్రజల్లోకి వెల్లి మావోయిస్టులపై కేంద్ర బలగాల దాడులను ఆపి,వారితో చర్చలు



జరపాలని డిమాండ్ చేస్తున్నట్లు వారి అభిప్రాయాన్ని అడగ గలరా అని నిలదీశారు.మావోయిస్టు నాయకులు పెద్ద ఎత్తున మరణిస్తుంటే, మిగతా వారిని రక్షించటం కోసం పౌరసంఘాలు నడుం బిగించటం సిగ్గు చేటని అన్నారు.పౌర హక్కులు అనేవి ప్రజలకు మాత్రమే నని,ఆయుధాలు పట్టిన ఉగ్రవాదులకు,మావోయిస్టులకు వుండవన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.సమాజానికి,దేశానికి విరుద్ధంగా వుండేవారితో చర్చలు జరపాల్సిన అవసరమే లేదని అన్నారు.

# ద్రాక్షారామ భీమేశ్వరుని సన్నిధిలో వైభవంగా జిల్లా స్థాయి యోగా ఉత్సవ...

**- 2500 మందితో యోగ సాధనకు వేదిక గా మారిన ద్రాక్షారామం.**

**-పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు,ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు.**

కోనసీమ జిల్లా ద్రాక్షారామం నిజం బ్యూరో( రామరాజు) జూన్ 9:- రామచంద్రపురం హరితాంధ్ర డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో యోగాంధ్ర%-%2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున జిల్లా స్థాయి యోగా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సుమారు 2500 మంది పాల్గొని చేసిన యోగ సాధనకు ద్రాక్షారామ వేదిక గా మారింది.సాంస్కృతిక వారసత్వంతో విరసిల్లే పవిత్ర క్షేత్రంలో నిర్వహించిన ఈ విశిష్ట కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లావ్యాప్తంగా వచ్చిన 2500 మందికి పైగా యోగా ప్రియులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాల్ని నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించాలనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ద్రాక్షారామ లో ఈ యోగా శిబిరాన్ని నిర్వహించారు.మొదట గా ద్రాక్షారామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పిఠాపురం శ్రీ పీఠికాపుర యోగా విద్యాపీఠం విద్యార్థులు చే యోగాసనాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాట్రేనికోన మండలం , నల్లూరు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సమూహంగా ఏర్పడి వివిధ రకాల ఆసనాలు వేశారు. అనంతరం ప్రముఖ యోగ గురువులు పి రామచంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న యోగ ప్రియులచే కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం సూక్ష్మ, స్థితీలీకరణ వ్యాయామాలు, ప్రాణాయామ వంటి వాటిని నిర్వహించారు.యోగ గురువులు పలు ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శరీర ఆరోగ్యానికి తోడు మానసిక శాంతికి మార్గదర్శకమని చెప్పారు. ప్రత్యేకించి నిత్యం 30 నిమిషాలు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.కార్యక్రమం అనంతరం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. నేటితరం యువత ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజు అభ్యసించాలన్నారు.యోగా ఒక ప్రాచీన భారతీయ సంపదని ..దానిని తిరిగి మన జీవితం లోకి తీసుకురావడానికి, దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది పాల్గొనేల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలన్న, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్న యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అభ్యసించాలని సూచించారు.జిల్లా జాయింట్ టి నిషాంతి కలెక్టర్ మాట్లాడుతూ.. యోగాను ఒక రోజు నిర్వహించే కార్యక్రమంగా కాకుండా, ప్రతిరోజూ జీవనశైలిలో



భాగంగా చేర్చుకోవాలన్నారు. శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో చేసిన యోగా ఉత్సవం మన సంస్కృతి, ఆరోగ్యం రెండు కలసి పోవడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులు యోగా సాధన ద్వారా ఒత్తిడిని అధిగమించి, ఉత్సాహంగా తమ బాధ్యతలు నిర్వహించగలరన్నారు.యోగాంధ్ర%-%2025 అనేది ఒక చైతన్యాత్మక ఉద్యమం అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామసభల ద్వారా ప్రజల్లో యోగా పట్ల ఆసక్తిని పెంచేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టుతున్నానన్నారు. దీని వెనుక ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం %-% 'ఆరోగ్య ఆంధ్ర' సాకారతని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి రాజకుమారి, రామచంద్రపురం ఆర్డీవో డి అఖిల, జిఎం ఇండస్ట్రీస్ పి ప్రసాద్, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు, యువత, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 5వ సచివాలయం పరిధిలో ఘనంగా యోగ దినోత్సవం..

**- ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్... టిడిపి నాయకులు..**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) జూన్:09 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర-2025' పేరుతో మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు చిలకలూరిపేట పట్టణంలోని (గుర్రాల చావడి) 5వ సచివాలయం పరిధిలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యోగ యొక్క ప్రాముఖ్యత యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు,అది మనస్సు, శరీరం, మరియు ఆత్మను ఏకం చేసే ఒక సమగ్ర జీవన విధానం.వేల సంవత్సరాల చరిత్ర కలిగిన యోగ, ఆధునిక జీవనశైలి వల్ల కలిగే అనేక సమస్యలకు ఒక అద్భుతమైన పరిష్కారం అని అన్నారు.అనంతరం రాష్ట్ర టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా మాట్లాడుతూ... యోగ అంతర్గత



ప్రశాంతతను, ఆత్మజ్ఞానాన్ని పొందడానికి ఒక మార్గం. ఇది మన నిజమైన "నేను"ని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది అని అన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ మాట్లాడుతూ యోగ మనస్సు, శరీరం, ఆత్మల మధ్య సమతుల్యతను సాధించి, సంపూర్ణ జీవనానికి మార్గం సుగమం చేస్తుంది.యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ జీవనశైలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,రాష్ట్ర టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, ఐదవ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి కూడు, గూడు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**- 21వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు**

వేములవాడ,జూన్ 09 (నిజం చెబుతాం)వేములవాడ పట్టణం 21 వ వార్డులో ఈరోజు సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి కూడు, గూడు సమస్య లేకుండా చూడడమే లక్ష్యంగా పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని వేగంగా ప్రారంభించాలని సూచించారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయల సహాయం నాలుగు దశల్లో అందించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే ఈ సహాయాన్ని పొందేందుకు ఎలాంటి దళారీ వ్యవస్థ లేదా అధికారుల ద్వారా పైరవి అవసరం లేదని స్పష్టం చేశారు."ఇంటి నిర్మాణం పురోగతిని బట్టి పారదర్శకంగా నిధులు విడుదల అవుతాయి. ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదు," అని ప్రజలకు భరోసా ఇచ్చారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ డబ్బులు రావాలి చేస్తున్న ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ వస్తదని టిఆర్ఎస్ బిజెపి నాయకులు తప్పుడు ఆరోపణ చేస్తున్నారు కాబట్టి వారికి తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పాలని వారు అన్నారు ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి డబ్బులు వస్తాయని ఎవరు అధైర్పడవద్దని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వంతో ఆది శీనన్న నాయకత్వంలో డబ్బులు వారి అకౌంట్లో పడతాయాని తొందరగా అందరూ ఇందిరమ్మ ఇండ్లను స్టార్ట్ చేసి వచ్చే దసరా వరకు గృహప్రవేశం చేసుకోవాలని వారు అన్నారు బిజెపి బిఆర్ఎస్ నాయకుల తప్పుడు మాటలు నమ్మదని వారన్నారు.ఇల్లు మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోయల్కర్ మస్తాన్, కూర దేవయ్య, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల నాయకులు జోగిని తిరుపతి తదితరులు ఉన్నారు.

# సి సి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన బిజెపి శ్రేణులు



ఇల్లంతకుంట జూన్ 9(నిజం చెపుతాం) పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద (ఎన్ ఆర్ఈజీ ఎస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు నిధులను కేటాయించారు.ఆరెపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బూత్ అధ్యక్షులు గడ్డం కొండల్ రెడ్డి ఆధ్వర్యం లో భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా భూమళ్ళ అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చింతలపల్లి తిరుపతిరెడ్డి మండల నాయకులు గోజగాని శంకరరావు చింతలపల్లి మోహన్ రెడ్డి బూత్ కార్యదర్శి మరిజ రమేష్ యాద సంపత్ గ్రామస్తులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా



గోవిందరావుపేట జూన్ 09(నిజం చెబుతాం)పసర ఎస్సై కమలాకర్ తన సిబ్బందితో గత కొన్ని రోజులుగా గోవిందరావుపేట మండలం పసర సెంటర్ లో, గోవిందరావుపేట మండల కేంద్రం లో వాహనాలు తనిఖీ చేయగా, డెబ్బై ఏడు మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని నిర్ధారణ కాగా ములుగు జే ఫ్ సి ఏం మెజిస్ట్రేట్ జ్యోష్ణ న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి డెబ్బై ఏడు మందికి అరవై ఐదు వేల రూపాయల జరిమాన మరియు ఐదు గురికి మూడు రోజుల పాటు జైలు శిక్ష విధించారుఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, పార్టీ పీఏసీ మెంబర్ విడదల రజిని

**- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి**
**- ఏడాది కాలంగా మహిళలకు రక్షణ కొరవడింది**
**- పోలీస్ నిర్లక్ష్యం వల్లే అనంతలో ఇంటర్ విద్యార్థిని హత్య**
**- పాలనా వైఫల్యాలపై డైవర్షన్ పాలిటిక్స్**
**- దానికి పరాకాష్టే సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని అరెస్ట్**
**- మాజీ మంత్రి, పీఏసీ మెంబర్ విడదల రజిని ఆగ్రహం**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)జూన్: 09 తాడేపల్లి:రాష్ట్రంలో ఏడాది కాలంగా కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ పీఏసీ మెంబర్ విడదల రజిని మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, నిత్యం ఏదో ఒక చోట ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి పరాకాష్టే సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఏమన్నారంటే...

అనంతపురం జిల్లాలో తన్మయి అనే ఇంటర్ విద్యార్థిని కనిపించడం లేదని తల్లిదండ్రులు ఆరు రోజుల కిందట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రోజు సదరు విద్యార్థిని దారుణమైన స్థితిలో హింసకు గురై చనిపోయినట్లుగా గుర్తించామని పోలీసులు ప్రకటించారు. పోలీసులకు ఫిర్యాదు అందిన ఆరు రోజుల్లోనే వారు సరైన రీతిలో దీనిపై దర్యాప్తు చేసి ఉంటే, ఈ రోజున తన్మయి అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యేదేనా? పోలీసుల నిర్లక్ష్యం వల్ల సదరు విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆమె కోసం గాలించి ఉంటే ఈ దారుణం జరిగి ఉండేది కాదు. ఇది పోలీసుల వైఫల్యం కాదా? దీనిపై అందరూ ప్రశ్నిస్తుంటే, దానిని కప్పిపుచ్చుకునేందుకు అనేక సాకులను తెర మీదికి తీసుకువస్తారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏడాదిగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అదుపుతప్పిన శాంతిభద్రతలను గాడిలో పెట్టే ఆసక్తి ఈ ప్రభుత్వానికి లేదు. ఎవరైనా సరే పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేస్తే, స్థానిక ఎమ్మెల్యే నుంచి ఫోన్ వస్తేనే దానిపైన స్పందిస్తున్నారు.

**- కొమ్మినేని అరెస్ట్ దారుణం**

ఈ ప్రభుత్వంలో నిజాయితీ లేదు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే లేదు. పోలీస్ వ్యవస్థను చట్టాలకు అనుగుణంగా నడిపించాలనే ఉద్దేశం అంతకంటే లేదు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి నిత్యం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. ఇటీవలే సాక్షి టీవీ డిబేట్‌లో ఒక జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను సాక్షిటీవీ యాజమాన్యంతో పాటు వైయస్ఆర్సీపీ అందరూ ఖండించారు. దీనిని ఎవరూ సమర్థించడం లేదని చాలా స్పష్టంగా ప్రకటించాయి. అయినా కూడా టీడీపీ దీనిలో రాజకీయాన్ని వెతుక్కుని సాక్షియాజమాన్యాన్ని, వైయస్ఆర్‌సీపీని, మాజ సీఎం వైయస్ జగన్, ఆయన సతీమణి వైయస్ భారతమ్మను కూడా వివాదంలోకి లాగుతున్నారు. జర్నలిస్ట్ మాట్లాడిన మాటలకు వీరికి ఏం సంబంధం? పదేపదే దీనిని కావాలని రాజకీయం చేస్తున్నారు. ఇందుకోసం మహిళలను అడ్డం పెట్టుకుని టీడీపీ చేస్తున్న వ్యవహారం వల్లే మహిళలకు అవమానం జరుగుతోంది. చివరికి సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుకు సమాజంలో ఎంతో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. సామాజిక అంశాలపై చక్కని విశ్లేషణను, చర్చను సమాజానికి అందిస్తున్నారు. ఆయనను కూడా ఈ వివాదంలోకి లాగి అరెస్ట్ చేయడం చూస్తుంటే, రెడ్‌బుక్ పాలన పరాకాష్టకు చేరిందని అర్థమవుతోంది. ఏడాది కాలంలో రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోంది. వైయస్ఆర్‌సీపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లు, చివరికి జర్నలిస్ట్‌ల వరకు ఈ రెడ్‌బుక్ వేధింపులు వచ్చాయి. సాక్షి డిబేట్‌లో సదరు జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను కొమ్మినేని వారించారు, తరువాత దానిపై ఆయన క్షమాపణలు కూడా చెప్పారు. అయినా కూడా ఆయనను అరెస్ట్ చేశారంటే తమను ఎవరు ప్రశ్నించినా ఏదో ఒక కేసులో అరెస్ట్ చేస్తామనే భయాన్ని సృష్టించడానికి ప్రయత్నించారు.

**- ప్రశ్నిస్తున్న సాక్షిపై చంద్రబాబు కక్షసాధింపు**

ప్రజల గొంతుకగా నిలుస్తున్న సాక్షి మీడియాపై ఈ రోజు



దాడులు చేస్తున్నారు. ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వంలోని అరాచకాన్ని ప్రశ్నిస్తున్నందుకు చంద్రబాబు సాక్షిపై కక్ష పెంచుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రశ్నించినందుకు సాక్షిపై కోపం పెంచుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోంది. దీనిని వెలుగులోకి తీసుకువస్తున్న సాక్షిమీడియాపై దాడులకు తెగబడుతున్నారు. ఇదేనే ప్రజాస్వామ్యం? ఏడాది పాలన వైఫల్యాలను నిలదీస్తూ వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన వెన్నుపోటు దినంకు పెద్ద ఎత్తున ప్రజాస్పందన లభించింది. దీనిని ఓర్చుకలేక డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా నేడు అమరావతిపై కించపరిచే వ్యాఖ్యలు చేశారనే వివాదాన్ని సృష్టించారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫేస్టోను ఏడాదిలోనే తొంబైశాతం అమలు చేశాం. మహిళల పక్షపాతిగా వైయస్ జగన్ అనేక పథకాలను అమలు చేశారు. మహిళా ఆర్థిక స్వావలంభనకు అండగా నిలిచారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మహిళలను ముందంజలో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మహిళ రక్షణ కోసం దిశాయాప్, దిశా పోలీస్ స్టేషన్‌లను తీసుకువచ్చారు. మహిళల పట్ల అంతటి గౌరవం ఉన్న నాయకుడు వైయస్ జగన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలను ఆకాశానికి ఎత్తేయడం కాదు

**- వారి కష్టాలు పట్టించుకోండి వారి బాధలను ఆలకించండి**
**- మరమత్తులకు గురైన పుష్‌క్యాట్‌లు..**
**- పట్టించుకోని అధికారులు**
**- చెత్త సేకరణే ఇక్కడ పెద్ద సమస్య**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) జూన్: 09చిలకలూరిపేట:అందరూ వీరిని పొగిడేవారే. వీరు చేస్తున్న పనిని ప్రశంసిస్తూ ఆకాశానికి ఎత్తేవారే. కాని వారి కష్టాల గురించి ఎవరికీ సానుభూతి ఉండదు. వారి పరిస్థితులను మెరుగు పరుద్దామన్నా ఆలోచన ఉండదు. వ్యాధులొస్తే వైద్యులు రక్షిస్తారు. అసలు రోగాలు వ్యాప్తి చెందకుండా సమాజాన్ని కాపాడే ప్రయత్నం చేసేవారిలో పారిశుధ్య కార్మికులు ముందువరుసలో నిలుస్తారు. ప్రజారోగ్యంలో కీలక పాత్ర పోషించే పారిశుధ్య కార్మికుల కష్టాలపై కనీస శ్రద్ధ చూపడంలేదు. వేర్వేరు అడంబరాలకు ప్రజా ధనాన్ని లక్షలు వెచ్చించే అధికారులు పారిశుధ్య కార్మికులు అనునిత్యం పనిచేసే పుష్‌క్యాట్లు కొత్తవి కొనుగోలు చేయాలన్న అలోచన చేయకపోవడం విస్మయం కలిగిస్తుంది. గత రెండు సంవత్సరాల కాలం నుంచి పుష్‌క్యాట్లు మరమత్తులకు గురయ్యాయని, కొత్తవి కొనుగోలు చేయాలని మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు అప్పట్లో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అదిగో కొనుగోలు చేస్తున్నాం.. ఇదిగో కొనుగోలు చేస్తున్నాం.. అంటూ ఇలాగే నెట్టుకువచ్చారు.

**పెరిగిన పని ఒత్తిడి...**

చిలకలూరిపేట పట్టణంలో జనభా పెరిగింది. పట్టణం వేగంగా విస్తరించింది. కొత్త కొత్త నిర్మాణలు వెలిశాయి. రోజుకు 34వార్డుల పరిధిలోనే తీసుకుంటే సుమారు 60 టన్నుల చెత్త వెలువడుతుంది. అయినా 15 ఏళ్ల కిందట ఉన్నంతమంది కార్మికులే ఇప్పటికీ పని చేస్తున్నారు. ఒక్కో వీధిలో కాల్వలను శుభ్రం చేయడానికి ఇద్దరు, వ్యర్థాలను ఎత్తడానికి ఇద్దరు, ఊడ్చడానికి ఇద్దరు చొప్పున ఆరుగురు, వార్డులోని మూడు వీధులకు కలిపి 18 మంది అవసరం అవుతారు. అయితే ఇప్పుడు ముగ్గురు నలుగురుకు మించి కేటాయించడం లేదు. ప్రతి 10 వేల మంది జనాభాకు 28 పారిశుధ్య కార్మికులు ఉండాలన్నది నిబంధన. కానీ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అరకొర సిబ్బంది.. వారూ ప్రైవేటు కూలీలే కావడం గమనార్హం. పట్టణంలో 700 మంది పారిశుధ్య కార్మికులు అవసరమవుతారనేది అంచనా కాగా ప్రస్తుతం 305 మంది ఉన్నారు. వీరిలో 38 మందే శాశ్వత కార్మికులు. ఇంతటి తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్న కార్మికులకు చెత్త సేకరించి,వాటిని తరలించే పుష్‌క్యాట్‌లు సక్రమంగా లేకపోవడం విశేషం.

**క్షేత్రస్థాయిలో కార్మికుల కష్టాలను పరిశీలించండి..**

అధికారులు, క్షేత్రస్థాయిలో వెళ్లి కార్మికులు అనుభవిస్తున్న కష్టాలను పరిశీలిస్తే వారి బాధలు అవగతమౌతాయి. ఇళ్ల నుంచి సేకరించిన మరమత్తులకు గురై కదలనని మెరాయిస్తున్న పుష్‌క్యాట్‌లతో తోసుకుంటూ వెళ్లడం ఎంతటి



ఇబ్బందో పాలకులు దృష్టి సారించాలి. తప్పని సరి పరిస్థితుల్లో వాటిని మేస్త్రులు, కార్మికులు సొంత నిధులు వెచ్చించి మరమత్తులు చేసుకోవడం అదనపు భారంగా మారుతుంది. మరోవైపు కార్మికులకు రక్షణ పరికరాలైన మాస్కులు, గ్లౌజులు, కొబ్బరినూనె, చెప్పులు, యూనిఫాం వంటివి ఎప్పుడు ఇస్తారో.. ఎవరికి తెలియని బ్రహ్మ రహస్యం. మరోవైపు పుష్‌క్యాట్‌లలో ఉండే డస్టు బిన్‌లు లేకపోవడంతో చెత్త నిల్వ చేసే కేంద్రాల్లో వేసినప్పుడు ట్రాక్టర్ వచ్చి చెత్త సేకరించే వరకు వ్యర్థాలు చుట్టు పక్కల పరిసరాల్లో పోగవడం వివాదాలకు దారి తీస్తుంది.ఇప్పటికైనా అధికారులు, పాలకులు పారిశుధ్య కార్మికుల కష్టాలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

**- శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు**
**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**

చందుర్తి జూన్ 9(నిజం న్యూస్):ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 89 మంది లబ్ధదారులకు 29 లక్షల 33 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా



ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు..

**శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు...**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.. నిన్నటి రోజున రుద్రంగి మండల కేంద్రంలో 25 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నేడూ 18 ఇడ్ల నిర్మాణానికి భూమి



పూజ చేయడం జరిగిందని, చందుర్తి మండల పరిధిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేయాలని సూచించారు.. దేశంలోనే ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో పేదవారి స్వంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజల ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.. దేశంలో ఎక్కడి లేనివిధంగా పేద ప్రజలకు సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది తెలిపారు.. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు..